తుచిలో నెం.1 కృష్ణ పక్కపొడి


# ఆంధ్ర పత్రిక

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

ANDHRA PATRIKA — Simultaneously Published From HYDERABAD & VIJAYAWADA — Regd. H/bD 231

సంపుటం: 77 సంచిక: 219 — వికయం * — హైదరాబాదు శనివారం 10-11-90 — వెలలు: 4 పై 1-00 పైసలు


బామ్మన సిల్క్స్ విజయవాడ

# దేశప్రధాని చంద్రశేఖర్

## శనివారంప్రమాణస్వీకారం, ఉదయం11గంటలకుముహూర్తం

న్యూఢిల్లీ, నవంబర్ 9:

జనతాదళ్(ఎస్) నాయకుడు శ్రీ చంద్రశేఖర్‌ను ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయవలసిందిగా రాష్ట్రపతి శ్రీ ఆర్.వెంకట్రామన్ ఆహ్వానించారు.

శుక్రవారం ఉదయం శ్రీ శేఖర్ రాష్ట్రపతిని కలుసుకున్నారు. ప్రభుత్వ స్థాపన చేయవలసిందిగా ఆయనను రాష్ట్రపతి కోరారు. లోక్‌సభలో తనకు 280మంది సభ్యుల మద్దతు వుందని, తాను ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయడానికి సిద్ధంగా వున్నానని శ్రీ చంద్రశేఖర్ యింతకుముందే రాష్ట్రపతికి పంపిన లేఖలో పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం గుజరాత్‌భవన్‌లో గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ చిమన్‌భాయ్‌పటేల్ తదితరులతో శ్రీ చంద్రశేఖర్ తమ వ్యూహాన్ని చర్చించారు. ఆ సమావేశంలో జనతాపార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు డాక్టర్ సుబ్రహ్మణ్యస్వామి, జనతాదళ్ ఎం. పి. శ్రీ యశ్వంతసిన్హా కూడా పాల్గొన్నారు. అనంతరం శ్రీ చంద్రశేఖర్ రాష్ట్రపతిని కలుసుకొని ప్రభుత్వస్థాపనకు ఆహ్వానాన్ని పొందారు.

శనివారం ఉదయం 11గంటలకు శ్రీ చంద్రశేఖర్ భారతదేశ ఎనిమిదవ ప్రధానిగా ప్రమాణస్వీకారం చేస్తారు. శ్రీ చంద్రశేఖర్ ప్రభుత్వానికి కాంగ్రెస్ (ఐ), దాని మిత్రపక్షాలు అండగా నిలుస్తాయి.

### 20న బలనిరూపణ

కొత్తప్రధానిగా శనివారంనాడు ప్రమాణస్వీకారం చేయనున్న శ్రీ చంద్రశేఖర్‌ను యీనెల 20వ తేదీన లోక్‌సభలో మెజారిటీని నిరూపించుకోవలసిందిగా రాష్ట్రపతి శ్రీ ఆర్.వెంకట్రామన్ ఆదేశించారు.

### రాష్ట్రపతిసంతృప్తి

రాష్ట్రపతిని కలిసిన తరువాత శ్రీ చంద్రశేఖర్ విలేఖరులతో మాట్లాడుతూ ప్రభుత్వస్థాపనకు అవసరమైన లోక్‌సభ సభ్యుల మద్దతుకు సంబంధించి తాను చూపిన పత్రాలతో రాష్ట్రపతి శ్రీ ఆర్.వెంకట్రామన్ సంతృప్తి చెందారని తెలిపారు.

కాంగ్రెస్(ఐ), ఎ.ఐ.ఎ.డి.ఎం.కె., బహుజనసమాజ్‌పార్టీ, ముస్లిం లీగ్, నేషనల్ కాన్ఫరెన్స్, కేరళ కాంగ్రెస్(ఎమ్), శిరోమణి అకాలీదళ్ (పంథిక్) కొంతమంది స్వతంత్ర శాసనసభ్యులు తనకు మద్దతు ఇస్తున్నట్టు శ్రీ చంద్రశేఖర్ రాష్ట్రపతికి తెలియజేశారు.

జనతాదళ్(ఎస్) నాయకుడు శ్రీ చంద్రశేఖర్‌తో అరగంటసేపు రాష్ట్రపతి శ్రీ ఆర్. వెంకట్రామన్ సమావేశం నిర్వహించిన అనంతరం రాష్ట్రపతిభవన్‌నుండి ప్రకటన వెలువడింది.

"శ్రీ చంద్రశేఖర్ నేతృత్వంలోని బృందానికి యితర పార్టీల సహకారంతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగల బలం వుందని రాష్ట్రపతి సంతృప్తి చెందారు"నని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

"ప్రస్తుత పరిస్థితులలో దేశాన్ని సార్వత్రిక ఎన్నికలలో దింపడం జాతీయ ప్రయోజనాలకు తగని పని అని రాష్ట్రపతి భావిస్తున్నారు. ఈ అభిప్రాయంతో అనేక రాజకీయపక్షాలూ, ప్రజలుకూడా ఏకీభవిస్తున్నారు. హేతుబద్ధమైన సుస్థిర ప్రభుత్వాన్ని అందించడానికి అన్ని ప్రయత్నాలూ చేయవలసి వుంది" అని ఆ ప్రకటనలో వివరించారు.

## అయిదుగురు ఉద్యోగులు కిడ్నాప్

హైదరాబాద్, నవంబరు 9: పీపుల్స్‌వార్ గ్రూప్‌కు చెందిన తీవ్రవాదులు రెండు చోట్లు సంఘటనల్లో అయిదుగురు ప్రభుత్వ ఉద్యోగులను, కిడ్నాప్ చేసారు. ఈ సంఘటనలు శుక్రవారం నాడు జరిగాయి. కిడనాప్ అయిన వారిలో ఒక డాక్టరు, ఒక ఫారెస్ట్ గార్డ్ వున్నారు.

తూర్పు గోదావరి జిల్లా రాజేమండ్రి లో అయిదుగురు ప్రభుత్వోద్యోగులను పీపుల్స్ వార్ గ్రూపు గణేష్‌దళం సభ్యులు కిడ్నాప్ చేయగా, మరో సంఘటనలో కరీంనగర్ జిల్లా నిజాం సాగర్ ప్రాజెక్టులోని ఫారెస్ట్ గార్డ్‌ను గణేష్ దళం సభ్యులు కిడ్నాప్‌చేసినట్లు పోలీసులకు సమాచారం అందింది.

రాజేమండ్రిలో కిడ్నాప్‌కు గురైన నలుగురి ఉద్యోగులలో ఒక రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ని తీవ్రవాదులు విడిచి పెట్టారు. మండలాభివృద్ధి అధికారి ఒకరు హెల్త్ ఇన్‌స్పెక్టర్, పశువుల డాక్టర్ ఇంకా తీవ్రవాదుల ఆదీనంలో వున్నారు. అరెస్టైన పీపుల్స్‌వార్ దళానికి చెందిన సభ్యులను వెంటనే విడుదల చేయాలనీ, తీవ్రవాద పోలీసు అధికారులకు తీవ్రవాదులు డిమాండ్ చేసినట్లు సమాచారం.

నిజాంసాగర్‌లో కిడ్నాప్‌కు గురైన రెస్ట్‌గార్డ్ శ్రీ నారాయణను ఆయన బసలో వుండగా తీవ్రవాదులు వచ్చి మరీ కిడ్నాప్‌చేసి తీసుకుపోయారు. అనంతపూర్ జిల్లా పుట్లంపేట, చెందుర్లు గ్రామాలలో పోలీసు పికెట్లను ఎత్తి గ్రామాలని గణేష్‌దళం తీవ్రవాదులు గ్రామాండ్ చేశారు.




## భారీగా డ్రైయిన్లమరమ్మత్తు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 9: తుఫాను తాకిడి ప్రాంతాలలో భారీ డ్రైయిన్లతోపాటు మధ్యతరహా డ్రైయిన్ల మరమ్మత్తునుకూడా చేపట్టేందుకు ప్రపంచబ్యాంకు అంగీకరించిందని ముఖ్యమంత్రి డాక్టర్ ఎం.చెన్నారెడ్డి తెలిపారు. వీటితోపాటు చిన్నతరహా డ్రైయిన్ల మరమ్మత్తునుకూడా చేపట్టేందుకు వీలుగా డ్రైనేజి సెస్సును సవరించేందుకు ఈ నెల 15వ తేదీన ఆర్డినెన్సు జారీ చేస్తానని ఆయన చెప్పారు.

చిన్న డ్రైయిన్ల మరమ్మత్తుకుకూడా అంగీకరించాలని కోరగా తద్విరుద్ధ పరిశీలిస్తానని చెప్పానని ప్రపంచ బ్యాంక్ అధికారులతో సచివాలయంలో సమావేశం జరిపిన అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ ఆయన తెలిపారు. అనవసరప్రభుత్వ మధ్యతరహా, చిన్నతరహా డ్రైయిన్లనుకూడా మరమ్మత్తు చేయాలని కోరుతున్నారని, అందుకోసం అదనపు నిధులను సమకూర్చుమనేందుకు సెస్సును పెంచాలని ఆలోచిస్తున్నామని, 15వ తేదీ మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకుంటామని వివరించారు.

ప్రస్తుతం ఉన్న డ్రైనేజి సెస్సు ఆర్డినెన్సు గడువు నవంబర్ 15వ తేదీన ముగుస్తున్నందున ఆ రోజు కొత్త ఆర్డినెన్స్ జారీ అవుతుందని చెప్పాడు. పెన్నార్ డెల్టాలోకూడా డ్రైయిన్ల మరమ్మత్తులు చేపట్టాలని ప్రపంచబ్యాంకును కోరగా తద్వారా పరిశీలిస్తామని అన్నారని, ముందు తుఫాను బాధిత ప్రాంతాలలో నత్వరమే పనులు పూర్తిచేయాలని కోరారని ముఖ్యమంత్రి చెప్పారు. ప్రపంచబ్యాంకు ఇచ్చే 730 కోట్ల రూపాయల నుంచి మరిన్ని నిధులు పరిశీలిస్తామని చెప్పారని తెలిపారు. ప్రపంచబ్యాంకు సహాయంకింద తీసుకునే కార్యక్రమాలను తొలుత 26 మున్సిపాలిటీలకు పరిమితం చేసి ఇప్పుడా సంఖ్యను 51 మున్సిపాలిటీలకు పెంచామని తెలిపారు.

### శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పనులకుప్రాధాన్యత

శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు ప్రపంచ బ్యాంకు ఇచ్చిన 300 కోట్ల రూపాయల సహాయంతో 5 శాతం మాత్రమే లోగడ ఖర్చుచేశారని, ప్రస్తుత ప్రభుత్వం చురుకుగా ఖర్చు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నదని అన్నారు.

కాల్వల లైనింగ్‌కు, మరమ్మత్తులకు ఫ్రీ కాల్వపై పెండర్లను పిలవడం పూర్తయిందని, ఇద్దరిని అనర్హులుగా చేసి ఐదుగురిని ఎంపిక చేశారని చెప్పారు. అయితే స్థానిక కంట్రాక్టర్లకు స్థానం ఇవ్వలేదని రాష్ట్ర భవన నిర్మాతల సంఘం కోర్టుకు వెళ్ళిందని తెలిపారు. దేశవ్యాప్తంగా పెండర్లు పిలవాలని ప్రపంచబ్యాంకు పెట్టిన నిబంధన ప్రకారమే పెండర్లు పిలిచారని చెప్పారు. రాష్ట్రంగా కోర్టుకు వెళ్ళడంవల్ల తాత్సారం జరుగుతుందని, పనిని సకాలంలో సమర్థవంతంగా పూర్తి చేస్తామని బ్యాంకుకు రాష్ట్రప్రభుత్వం హామీ ఇచ్చిందని అన్నారు.

(మిగతా 2వ పేజీలో)

## 'సైంబాంబ్'అయోధ్య!

అయోధ్య, నవంబర్ 9:

అయోధ్యలో పరిస్థితి ప్రస్తుతం అదుపులో ఉన్నప్పటికీ రామజన్మభూమి వాదిసుధీరు సమస్య ఒక్కసారిగా విజృంభించవచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు. అయోధ్యలో ఈ వివాదం ఒక "టైమ్ బాంబ్" మాదిరిగా పరిణమించింది.

ఈ సమస్యపై పూర్తి సమాచారాన్ని ఆలస్యంగా ప్రతిపాదనతో పరిసరప్రాంతాల అయోధ్య వాసులు తరలి వెడుతున్నారు. అయితే అక్టోబర్ 30 నవంబరు 2 సంఘటనల్లో బట్టి ఈ కరసేవకుల సమీకరణలు పలు అనుమానాలకు దారి తీస్తోంది. "పలువురు కరసేవకులు ప్రాణాలు వ్యర్థంగా మేము బలిపెట్టలేము. ఇక్కడికి వచ్చింది తిరిగి వెళ్లడానికి మాత్రం కాదు" అని దారంగాబాదుకు చెందిన కరసేవకుడు 15 సంవత్సరాల రామాచారి అన్నాడు. అక్టోబరు 28 నాడు శాంతిస్థాపనకోసం నిర్జప్తి చేసిన అయోధ్య ప్రజలు ఇప్పుడు పాలనాయంత్రాంగమే తమను ఇంత ఉద్రిక్తపరిస్థితికి తీసుకువచ్చిందని ఆరోపిస్తున్నారు.

దాదాపు 7000 దేవాలయాలను సూసి ఉంచి వాటిచుట్టూ సైనికదళాలను మోహరించారు. వీటిలో ఒక దేవాలయానికి చెందిన అర్చకుడు మాట్లాడుతూ "నాకు ఈ పోరాటాన్ని ప్రారం

(మిగతా 2వ పేజీలో)

## వచ్చేనెల గ్రామాధికారుల ఆగమనం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 9: వచ్చేనెల ఒకటవ తేదీనుంచి రాష్ట్రంలో గ్రామపరిపాలనా అధికారుల పద్ధతిని ప్రవేశపెడుతున్నామని రెవిన్యూమంత్రి డాక్టర్ జగన్‌మోహన్‌రావు నేడు తెలిపారు. ఇందుకు 20వేల పదవులను ఏర్పాటుచేసి వెంటనే 15వేల పదవులను భర్తీ చేస్తామని ఆయన విలేఖరులకు తెలిపారు. ఈనెల 15వ తేదీనుంచి దరఖాస్తులను పిలుస్తారని లోగడవున్న గ్రామాధికారులలో అర్హులైన 11,700 మందికి ఈపదవులలో భర్తీచేస్తారని ఆయన చెప్పారు.

డివిజనల్ స్థాయి కమిటీలు ఈ అధికారులను నియమిస్తారని వారికి నెలకు 600 రూపాయల జీతం ఇస్తారని చెప్పారు. అక్కౌంటింగ్‌తోపాటు సమాచారసేకరణ మొత్తం గ్రామంలో ఏమి జరుగుతున్నదో ఈ అధికారి ద్వారా ప్రభుత్వం తెలుసుకునేవిధంగా వ్యవస్థను రూపొందించనున్నట్లు తెలిపారు. ఒకప్రశ్నకు సమాధానంగా గతంలో గ్రామాధికారులుగా పనిచేసిన వారి అనుభవాన్ని పరిశీలించుకునేందుకు మాత్రమే వారిని నియమిస్తున్నామని అధికార కేంద్రాలుగా అభివృద్ధి చేయడానికికాదని మంత్రి స్పష్టం చేశారు.

## ప్రణాళికాసంఘం సభ్యులరాజీనామా

న్యూఢిల్లీ, నవంబర్ 9: నూతన ప్రధాని పదవీ బాధ్యతలు స్వీకరించగానే ప్రణాళికా సంఘంలోని తొమ్మిది మంది సభ్యులు రాజీనామా సమర్పిస్తారు. కొత్త ప్రధాని ప్రణాళికా సంఘాన్ని పునర్నిర్మించడానికి వీలుగా రాజీనామాలు చేస్తారు.

ప్రణాళికాసంఘ సభ్యుల పదవీకాలం సాధారణంగా అయిదేళ్లు అయినా ప్రభుత్వం మారితే వారు రాజీనామా చేసి కొత్త ప్రధాని తనకు నచ్చినవారితో సంఘాన్ని పునర్నిర్మించడానికి అవకాశం కల్పించడం సంప్రదాయంగా వస్తోంది.

అయితే జూన్‌లో శ్రీ వి.పి.సింగ్ అధ్యక్షతన జరిగిన జాతీయ అభివృద్ధి మండలి సమావేశంలో ఎన్నికలు పొందిన పత్రం ఆధారంగా 1990-95 కాలానికి ఎనిమిదవ ప్రణాళిక నిర్విరంగా రూపొందుతున్న వేళలో వుంది. దీనిలో [illegible]

## మాకు గోడలు లేవు
### గోడలు కూలగొట్టడమే మాపని



బెర్లిన్, నవంబర్ 9:

కమ్యూనిస్టులకు కూడా ధైర్యం వచ్చించేమిటో అని జర్మన్ రాజకీయ వేత్తలు ఆశ్చర్యపోతున్నారు. "సారీ! మాజీలు కదా" అని మళ్లీ నెత్తిమీద ఒకటి కొట్టుకొని గుర్తు తెచ్చుకుంటున్నారు. బెర్లిన్‌గోడ కూలగొట్టి సంవత్సరం అయిన సందర్భంగా తూర్పు జర్మన్‌లు పండగ చేసుకోవడం అందరికీ ఆశ్చర్యం కలిగించింది.

జర్మనీ మొత్తం చరిత్రలోనే నవంబర్ 9 ప్రముఖమైన దినంగా నిలిచిపోతుందని క్రిస్టియన్ డెమాక్రటిక్స్ ప్రధాన కార్యదర్శి పోల్కర్ రుయే అన్నారు. తూర్పు జర్మన్‌లు ఆరోజున సోషలిస్టు అణచివేత నుండి తప్పించుకోవడమే దీనికి ప్రధాన కారణమని అన్నారు.

బెర్లిన్‌గోడ బద్దలుకొట్టడంతో తూర్పు జర్మనీలో కమ్యూనిస్టు పాలన పతనం ప్రారంభమైంది. గత మార్చిలో జరిగిన ఎన్నికలు కన్సర్వేటివ్‌ల మిశ్రమ ప్రభుత్వం ఏర్పాటుకు కారణమై ఐక్యజర్మనీ ఏర్పడడానికి దోహదం చేసింది. తూర్పు సరిహద్దు బెర్లిన్ సరిహద్దులవద్ద గతంలో గస్తీ ఎక్కువగా ఉన్న ఒకచోట ఒక స్మారకాన్ని నెలకొల్పడం ద్వారా తూర్పు జర్మన్లు ఈ వార్షిక ఉత్సవం జరుపుకుంటున్నారు.

మరోవైపు జర్మనీలోని యూదులు క్రిస్టల్ నైట్ 52వ సంస్మరణ సభలు జరుపుకుంటున్నారు. 1938లో నాజీలు ఒకరోజు రాత్రి యూదుల ఇళ్లపైన, దుకాణాలపైన దాడులుచేసి దానిని కాతరాత్రి చేశారు.

హిట్లర్ సైన్యం నిర్వీర్యంమైపోయిన తరువాత మిగిలిన గాజుముక్కలను బట్టి ఈ సంస్మరణకు 'క్రిస్టల్‌నైట్' అని పేరు పెట్టారు. జర్మన్ చరిత్రలో అతి విషాదాంతమైన పుటను 60 లక్షల మంది యూదులను అంతం చేయడంద్వారా హిట్లర్ లిఖించాడు.

ఈ రెండవ దృష్టిలో [illegible] జర్మన్లు మైనారిటీ [illegible]. అయితే వైద్యులు శస్త్రచికిత్స ద్వారా దీనిని సవరించి ఆ వ్యాధిలేకుండా పోరాటం జరుపుతారని నమ్మిన జర్మనీలోకి కొమ్ముకు వచ్చిన కడుపు భాగాన్ని మళ్లీ దాని 'వస్త్రలంవికి' [illegible] తూర్పు జర్మనీ [illegible] ఒకటి.

[illegible] డాక్టర్ హరినవ్ బృందం బ్రతికించిన నాటి 'గర్భస్థ కవలల' జత ఇప్పుడు [illegible] ఏడాది వయసులో... ఉల్లాసంగా జీవిస్తున్నారు.

[illegible] తరువాత [illegible]

## గల్ఫ్‌కుఅమెరికా అదనపు సైన్యాలు

వాషింగ్టన్, నవంబర్ 9 అవసరమయ్యే పక్షంలో [illegible] ముందుగా దాడిసాగించడానికి [illegible] గల్ఫ్‌కు మరో 2 లక్షల అమెరికన్ సైన్యాన్ని పంపిస్తూ [illegible] జార్జిబుష్ ఉత్తర్వులు జారీచేశారు.

వైట్‌హౌస్ పత్రికాగోష్ఠిలో [illegible] ఈ ప్రకటన చేశారు. [illegible] సైన్యంతో మొత్తం గల్ఫ్‌లో [illegible] లకు పైగా సైన్యం విడిసివున్నట్లు [illegible] తెలిసింది. అయితే అక్కడ [illegible] సైన్యం 430 వేలు వున్నది. [illegible] తాలు, అనేబియా, దుబాయి, [illegible] పాకిస్తాన్ బాంగ్లాదేశ్‌లు [illegible] కులను పంపాయి.

శ్రీ బుష్‌వ్యూహాలు [illegible] శీలకులు సమర్థిస్తున్నారు. [illegible] ఈ పత్రికాగోష్ఠి అంతకుముందు [illegible] సార్లు వాయిదాపడింది. [illegible] మంత్రి శ్రీ తేజ్‌పటేకర్ [illegible] సాగిస్తున్న సంధానాలను [illegible] దేవిస్తుంటూ ఇలా [illegible] వచ్చింది.

గల్ఫ్ విధానంలో రష్యా, [illegible] వైఖరి ఒకే విధంగా వుందని [illegible] తెలిపినట్లు శ్రీ [illegible]

మాస్కోలో [illegible] సోవియట్ విదేశాంగ [illegible] వ్లాడిమిర్ పాజ్ [illegible] దేశం శాంతియుత [illegible] స్తున్నప్పటికీ [illegible] నెట్టివేయడానికి [illegible] యితే బలప్రయోగం [illegible] హెచ్చరించారు.

## రాజీవ్‌తో శేఖర్

[illegible] ప్రధాని పదవికి [illegible] శేఖర్ కాంగ్రెస్ (ఐ) [illegible] రాజీవ్‌గాంధీతో ఒక [illegible] జరిపారు.

శనివారం [illegible] ప్రమాణస్వీకారం [illegible] కనుగొన్నట్టే [illegible]

## ఒక్కక్షణం

## విశ్వదర్శనం

### నీడలేకపోతే అది నేరమా!

బ్రిటన్‌లో నిరాశ్రయులుగా వుండడం కూడా ఒక నేరమే! దేశ దిమ్మరులను, నిరాశ్రయులను, భిక్షుకులను పట్టుకుని శిక్షించడానికి వీలు కల్పిస్తూ 1824లో బ్రిటన్ ఒక చట్టాన్ని చేసింది. బజార్ల వెంట తిరిగి భిక్షాటన చేసినందుకు, ఆవంచనా, ఈ వంచనా నిద్రపోయినందుకు కడచిన ఏడాది 1400మందికి శిక్షలు విధించారు. "దివ్యాగ్నస్సీయాక్ట్" పేరుతో చెలామణి అవుతున్న 1824 చట్టాన్ని రద్దుచేయాలని బ్రిటన్‌లో యిప్పుడు అన్ని పార్టీల వారు ఒక ఉద్యమాన్ని లేవదీశారు. అయితే బ్రిటిష్ అంతరంగిక వ్యవహారాలశాఖ యిందుకు సుతారమూ అంగీకరించడంలేదు.

లార్డ్ సభలో, యిటు కామన్స్ సభలోను ప్రభుత్వానికి కావలసినంత మెజారిటీ వుంది. ఈ మెజారిటీ ఆయుధాన్ని ప్రభుత్వం స్వల్పంగా వాడినా కూడా 1824 చట్టం మరికొంతకాలం పాటు సజీవంగా వుంటుంది! నిలువ నీడలేకపోవడం అనేది నేరంగా కొనసాగడం విచారాన్ని కలిగిస్తోందని పై చట్టానికి వ్యతిరేకంగా ఉద్యమం సాగిస్తున్న ఎం.పిలు, న్యాయవాదులు, ధర్మ సంస్థలవారు పేర్కొంటున్నారు. మత్త యూస్ కెల్లీ అనే బారిస్టర్ మొదట ఈ ఉద్యమాన్ని ప్రారంభించారు.

నెపోలియన్‌తో జరిగిన యుద్ధాల అనంతరం ఏర్పడిన ఆర్థిక మాంద్యం సమయంలో స్కాట్లండ్, ఐర్లండ్‌ల నుంచి లండన్ చేరిన బడుగువర్గాలను, మాజీ సైనికులను దృష్టిలో పెట్టుకుని 1824లో ఈ దేశదిమ్మరుల చట్టాన్ని చేశారు. ఈ చట్టం క్రింద దేశ దిమ్మరులకు మూడు నెలల జైలు శిక్ష విధిస్తారు. స్కాట్లండ్‌లో ఈ చట్టాన్ని ఎప్పుడో రద్దు చేశారు. ఇంగ్లండ్‌లో కూడా ఈ చట్టం నిరుపయోగంగా వుండి పోయింది. 1980 దశాబ్దంలో నిరాశ్రయుల సంఖ్య పెరిగిపోవడంతో చట్టం మళ్లీ ప్రాణం పోసుకుంది. 1988లో 573మందికి శిక్ష వేశారు. 1989లో 1386 మందిపై కేసులను విచారించారు. మామూలుగా అయితే నిందితులకు పది నుంచి 50 పౌన్ల జరిమానా విధిస్తారు. ఆడబ్బే చేతుల్లో వుంటే అడుక్కోవడం ఎందుకంటూ బిచ్చగాళ్లు చాలామంది జైలు శిక్షకే మొగ్గు చూపుతారు. జైలులో నుంచి బయటకు వచ్చిన తరువాత మళ్లీ భిక్షాటన మామూలే!

లండన్‌లో నిరాశ్రయులు, భిక్షుకులు రాత్రిపూట తలదాచుకోడానికి సత్రములు కొన్ని వున్నాయి కాని అవి సరిపోవడంలేదు! దానితో కొంతమంది యిళ్ల అరుగుల మీదా, ఆఫీసుల నడవసలోను రాత్రిపూట నిద్రపోతూ వుంటారు.

1824 చట్టం వుండి తీరాలంటున్న బ్రిటిష్ ఆంతరంగిక వ్యవహారాల మంత్రి డేవిడ్ వాడింగ్‌టన్ విజయవాడ రైల్వే స్టేషన్‌ను చూస్తే ఏ విధంగా స్పందిస్తారో!

### యావో నిష్క్రమణ?

బీజింగ్‌లోని "గ్రేట్‌హాల్"లో విదేశీ ప్రచారంపై జరిగిన జాతీయ సమావేశానికి చైనా ఉపప్రధాని, చైనా కమ్యూనిస్టు పార్టీ స్థాయీ సంఘం సభ్యుడు యావో యిలిన్ గైరుహాజరయ్యారు. వయస్సు పైబడడం వల్ల, అనారోగ్యం వల్ల యావో తన పదవీ బాధ్యతల నుంచి పైదొలగమన్నారనడానికి ఇది నిదర్శనమని పరిశీలకులు పేర్కొంటున్నారు.

చైనా కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి జియాంగ్ జెమిన్, ప్రధాని లీపెంగ్, పార్టీ స్థాయీ సంఘం సభ్యులు క్విచియాంగ్, సాంగ్‌పింగ్, వాన్యూహాన్‌లు జాతీయ సదస్సుకు హాజరయినారు. కాగా గైరు హాజరయిన నాయకుడు యావో ఒక్కరే కావడం విశేషం!

లీ మంత్రివర్గంలో యావో రెండో స్థానంలో వున్నారు. లీ విదేశీ యాత్రలకు వెళ్లినప్పుడు తాత్కాలిక ప్రధాని బాధ్యతలను ఆయన నిర్వర్తించారు.

### జర్మన్ కోర్టు కొత్తతీర్పు!

మానభంగాలకు పాల్పడేవారి విషయంలో జర్మన్ సుప్రీమ్‌కోర్టు కొత్తరకం తీర్పు యిచ్చింది!

మానభంగాలు చేసే అపరిచితులు కండోమ్ (గర్భనిరోధిక తొడుగు)ని ఉపయోగించకుండా ఆ అకృత్యానికి పాల్పడినట్లయితే మరింత కఠినశిక్ష విధించాలని సుప్రీంకోర్టు పేర్కొన్నది. కండోమ్‌లు ఉపయోగించి మానభంగాలు చేసే వారికి వీరికంటే కొంచెం తక్కువ స్థాయిలో శిక్ష పడుతుందట!

మ్యూనిచ్‌లో జరిగిన మానభంగంకేసును సుప్రీంకోర్టు విచారించి ఈ తీర్పు యిచ్చింది. అయితే మానభంగాలకు గురయిన స్త్రీలకు గర్భధారణ నుంచి, ఎయిడ్స్‌నుంచి రక్షణ కల్పించాలని కోర్టు తెలిపింది.

జర్మనీలో మానభంగం నేరాలకు రెండునుంచి 15 సంవత్సరాల వరకు జైలు శిక్ష విధిస్తారు.

### శిథిలాలలో "ఫ్యాషన్ షో"!

ఏడేహేను సంవత్సరాలపాటు సాగిన అంతర్యుద్ధంలో ఛిన్నాభిన్నమయిన బీరుట్ సెయింట్ జార్జెస్ హోటల్‌లో కొంతమంది, ముస్లిం, క్రిస్టియన్ మోడల్ 'ఫ్యాషన్ షో'ను నిర్వహించారు.

30 నిముషాలపాటు సాగిన ఈప్రదర్శనను ఫ్యాషన్ డిజైనర్ లోల్వా అబ్జుల్- బకీ నిర్వహించింది. ఒకప్పుడు ఎంతో వైభవంగా నడిచిన హోటల్ లాబీలో వున్న చెత్తా, చెదారాన్ని, శిథిలాలను తొలగించడానికి తమ మోడల్ గరల్స్ 20 రోజులపాటు పనిచేశారని, అయితే ప్రదర్శనకు అవసరమయినంత మేరకే శుభ్రం చేశారని, అంతర్యుద్ధం వల్ల ఎంతటి నష్టం జరిగిందో ప్రజలు గుర్తుంచుకోడానికి వీలుగా మిగిలిన ప్రదేశాన్ని యథాతథంగా వుంచి వేశారని అబ్జుల్-బకీ చెప్పింది.

బీరుట్‌లోని రెండు ప్రాంతాలను కలిపివేయడానికి ప్రభుత్వం చేస్తున్న కృషికి నైతికమయిన మద్దతు యివ్వడం కోసం ఈ ప్రదర్శనను నిర్వహించామని ఆమె తెలిపింది.

"బూడిదలోనుంచి పునరుజ్జీవనం" అనేది తమ ప్రదర్శన ద్వారా అందించిన నీతి అని ఆమె పేర్కొన్నది.

వి.ఆర్.

## జనతాదళ్ విచ్ఛిత్తి

# పరిపూర్ణం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, నవంబర్ 9:

విశ్వనాథ్‌ప్రతాప్‌సింగ్ మంత్రివర్గం పతనం కావటంతో జనతాదల్ విచ్ఛిత్తి ప్రారంభమైన సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ బలంతో విశ్వాసతీర్మానాన్ని నెగ్గించుకున్న గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ చిమన్‌భాయ్‌పటేల్ ఇదివరకే జనతాదల్(ఎస్)తో చేతులు కలిపారు.

జె.డి(ఎస్) కాంగ్రెస్‌లకు మధ్య సయోధ్య రూపొందించటానికి ఏర్పాటైన త్రిసభ్య సంఘంలో ఆయన సభ్యత్వం కూడ స్వీకరించారు. ఆయనపై క్రమశిక్షణ చర్య తీసుకుంటామని బెదిరించటంకన్న జనతాదల్ అధిష్టానవర్గం ఇంతవరకూ ఏమీ చేయలేకపోయింది. శ్రీ పటేల్‌పై క్రమశిక్షణ చర్య తీసుకుంటే గుజరాత్‌లో అధికారవర్గానికి అండగా నిలిచే పేరుగల నాయకుడు ఎవరూలేకపోవటమే ఇందుకు కారణంకావచ్చు. గుజరాత్ దళ్ శాసనసభ పక్షం నేతాపక్షంలో కూడ అధికార పక్షానికి విధేయులు అంటూ ఎవరూ దాదాపుగా లేరనే చెప్పవచ్చు.

గుజరాత్‌లో ఏమీ చేయజాలని జనతాదల్‌కు రాజస్థాన్‌లో చావు దెబ్బ తగిలింది. శ్రీ షెకావత్ నాయకత్వానగల బి.జె.పి మంత్రివర్గం జనతాదల్ వీలీకవర్గం మద్దతుతో విశ్వాస తీర్మానాన్ని నెగ్గించుకుంది. తగినంత సంఖ్యాబలం సంపాయించుకున్న ఈ వీలీకవర్గం జనతాదల్ విధేయుక్ దళం అని తనకుతాను నామకరణం కూడ చేసుకుంది. ఈ కోవకు చెందిన 22 మంది శ్రీ షెకావత్‌కు అనుకూలంగా ఓటు చేయటంతో బి.జె.పి మంత్రివర్గం విశ్వాసతీర్మానాన్ని 116 ఓట్లతో నెగ్గించుకుంది. బి.జె.పి మంత్రివర్గాన్ని బలపరచిన జనతాదల్ వీలీకవర్గంలో ప్రధాని సన్నిహిత బంధువుకూడ ఒకరు వున్నారు. వ్యతిరేకంగా ఓటు చేసినవారు కాంగ్రెస్‌వారూ, దళ్‌లోని మిగిలిన వారూ. మంత్రివర్గాన్ని బలపరచిన వీలీక వర్గంవారు రాజపుత్రులు, వారి వలుకుబడిలో నివారు కావటం, వ్యతిరేకించిన దళ్ సభ్యులు జాట్‌లు, వారి వలుకుబడిలోనివారు కావటం గమనార్హం. ప్రస్తుతం జనతాదల్ అధికారవర్గంలో మిగిలినవారితెవరికీ దళ్ అధిష్టానవర్గంలో సడ్డుకంలేదు. కేంద్రంలో మారిన పరిస్థితుల దృష్ట్యా వీరు కాంగ్రెస్‌తో చేతులు కలిపి విశ్వాసతీర్మానానికి వ్యతిరేకంగా ఓటు చేశారు. మరో విధంగా చెప్పాలంటే వీరిలో చాలా మంది కనీసం కులప్రాతిపదికపై శ్రీ దేవీలాల్‌కు సన్నిహితులు. రాజస్థాన్‌లోని జనతాదల్ అధికారవర్గం కాంగ్రెస్‌తో చేతులు కలిపి మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయాలనే ఆలోచన కూడ చేసింది కాని అది కలిసి రాలేదు. ఈ పరిస్థితిలో రాజస్థాన్‌లో అధికార జనతాదల్‌కు అంతమంది ఎం.ఎల్. ఎ.లు ఇంకే పార్టీలోనో వున్నా నా వారని చెప్పకోవటానికి ఎవరూ మిగలలేదని అంటున్నారు.

ఒరిస్సాలో కూడ పరిస్థితి ఇందుకు విరుద్ధంగాలేదు. ఆశరు క్షణం వరకూ శ్రీ వి.పి. సింగ్‌కు అండగా నిలిచిన శ్రీ బిజూపట్నాయక్, చివరి నిమిషంలోనా గడ్డి దిగటానికి నిరాకరించటం ద్వారా జనతాదల్‌లో వీలీక తెచ్చిన శ్రీ విశ్వనాథ్‌ప్రతాప్ సింగ్ అంటే మండిపడుతున్నారు. శ్రీ చంద్రశేఖర్ ప్రభుత్వానికి అందరూ మద్దతు ఇవ్వాలని బహిరంగంగా విజ్ఞప్తి చేశారు. ఆయనను ఏమన్న అనే ధైర్యం జనతాదల్ అధిష్టానవర్గానికేలేదు.

ఈ మూడు రాష్ట్రాలలోనూ ఏమీ చేయలేకపోయిన జనతాదల్ ఇప్పుడు తన దృష్టిని హర్యానా, ఉత్తరప్రదేశ్‌వైపు మళ్ళించింది.

హర్యానా ముఖ్యమంత్రి శ్రీ హుకుంసింగ్ దేవీలాల్ అనుచరుడు. అతని బలాన్ని దిగజార్చటానికి శ్రీ బొమ్మై గతంలో శ్రీ చౌతాలా సస్పెండ్ చేసిన 8 మంది జనతాదల్ ఎం.ఎల్.ఎ.లను సస్పెన్షన్ ఉత్తర్వు రద్దు చేయటంద్వారా తిరిగి పార్టీలో చేర్చుకున్నారు. ఇందువల్ల హర్యానా జనతాదల్‌లో శ్రీ హుకుంసింగ్ బలం తగ్గేమాట నిజం. అయితే ఈ ఎనిమిది మంది మారిపోతున్న రాజకీయ పరిస్థితుల్లో ఇంకా శ్రీ దేవీలాల్‌ను వ్యతిరేకిస్తున్నారా అన్నది ఇంకా తెలియదు. వీరి ఏమైనా ఈ 8 మందినీ జనతాదల్ సభ్యులుగా పరిగణించవలసిందిగా కోరుతూ శ్రీ బొమ్మై హర్యానా శాసనసభ సభాపతికి ఒక లేఖ వ్రాశారు. అయితే ఈ లేఖను పరిగణనలోకి తీసుకోవలదనీ, వీరి విషయంలో నిర్ణయం తీసుకునే అధికారం తనకు అప్పగించబడిందనీ, జనతాదల్ క్రమశిక్షణ సంఘం అధ్యక్షుడు శ్రీ బాబుల్‌రెడ్డి హర్యానా స్పీకర్‌కు మరో లేఖ వ్రాశారు.

వీదేమైనా హర్యానా అధికార జనతాదల్ చేతుల్లోకి రావటం అసాధ్యమని పరిశీలకులు భావిస్తున్నారు.

ఇక ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ములాయంసింగ్‌యాదవ్ శ్రీ చంద్రశేఖర్‌ను బలపరచారు. శ్రీ యాదవ్‌కూ శ్రీ అజిత్‌సింగ్‌కూ కేంద్ర నాయకత్వం విషయంలో కుదురుతుందనుకున్న సయోధ్య కుదరలేదు. శాసనసభలో శ్రీ అజిత్ సింగ్ వర్గానికి చెందినవారి సంఖ్య దాదాపు 80 వరకూ వుందని అంచనా. అందువల్ల ఈ సంఖ్యాబలంతో శ్రీ ములాయంసింగ్ ముఖ్యమంత్రిత్వానికి ఎసరుపెట్టాలని జనతాదల్ సంకల్పించింది. అందుకు ప్రథమ చర్యగా శ్రీ బొమ్మై ఉత్తరప్రదేశ్ జనతాదల్ పదవినుంచి శ్రీ ములాయంసింగ్‌ను తొలగించి శ్రీ కైలాస్‌నాథ్‌యాదవ్‌ను నియమించారు. చేతుల్లోవని కాబట్టి ఈ పని తేలిగ్గా చేయగలిగారు. అయితే ముఖ్యమంత్రి తొలగింపు సంఖ్యాబలానికే సంబంధించినది.

425 మంది గల శాసనసభలో జనతాదల్ బలం 209. అందులో అజిత్‌వర్గం బలం 80 వరకూ ఉండగా యాదవ్ బలం 70 అని తెలుస్తున్నది. 35 మంది జనమోర్చావారు. 22 మంది పాతజనతాపార్టీవారు. ఇద్దరు సంజయ్‌మంచ్‌వారు.

ఇకపోతే కాంగ్రెస్ బలం 54. బహుజనసమాజ్ పార్టీ 14. ఇండిపెండెంట్లు 40 మంది. ఇండిపెండెంట్లలో కనీసం 16 మంది శ్రీ యాదవ్‌కు విధేయులు.

జనతాదల్‌లో అజిత్‌సింగ్ వర్గంకానీ, జన మోర్చావర్గంగానీ శ్రీ యాదవ్‌కు వ్యతిరేకంగా మూకుమ్మడిగా ఓటు చేసే అవకాశంలేదని అంటున్నారు. మంత్రివర్గంలో అజిత్‌సింగ్‌వర్గం సభ్యులలో కనీసం ఇద్దరు అజిత్‌సింగ్‌కన్నా ములాయంసింగ్‌కే సన్నిహితులు. అలాగే జనమోర్చాకు చెందిన ఇద్దరు మంత్రుల్లో ఒకరు సంజయ్‌సింగ్ సహచరుడు. సంజయ్‌సింగ్ ప్రధానికి బంధువైనా ఇప్పుడు శేఖర్, ములాయంతో సన్నిహితుడుగా వుంటూ బొమ్మైచేత బహిష్కరించబడ్డాడుకూడ. ములాయంసింగ్‌ను జనతాదల్ శాసనసభాపక్షం నాయకత్వం నుంచి మార్చటం అంతతేలికకాదనీ, పార్టీ చీలితే ఆయన తన మనుగడకు కాంగ్రెస్‌పై ఆధారపడవలసివస్తుందనీ అనుకుంటున్నారు. శ్రీ ములాయంసింగ్ అదినుంచీ కాంగ్రెస్‌ను వ్యతిరేకిస్తూ వచ్చారు. ఇప్పుడు ఆయన కాంగ్రెస్ మద్దతు కోరటం కొంత కష్టంగానే వుంటుంది. అయితే ఆయనకు కాంగ్రెస్ శాసనసభాపక్షం నాయకుడు శ్రీ నారాయణ్‌దత్‌తివారీతో అదినుంచీ సత్సంబంధాలు వున్నాయి. కేంద్రంలో రాజకీయ పరిస్థితి మారింది. శేఖర్-రాజీవ్ గాంధీ కలిసి పని చేయటానికి నిర్ణయించుకున్నారు. అదే ఏర్పాటు ఉత్తరప్రదేశ్‌లో కూడ జరుగటానికి అభ్యంతరం వుండదనీ, శ్రీ ములాయం ముఖ్యమంత్రి పదవికే ధోకాలేదనీ అనుకుంటున్నారు. రామజన్మభూమి సమస్యపై శ్రీ ములాయంకు శ్రీ రాజీవ్‌గాంధీ పూర్తి మద్దతు ఇచ్చిన విషయాన్ని ఈసందర్భంగా గుర్తు చేస్తున్నారు. అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్‌లో వి.పి.సింగ్‌ను అదుపులో వుంచటానికి ఈ ఏర్పాటు అవసరం అనుకుంటున్నారు.

బీహార్ కేంద్రంలో వి.పి.సింగ్ ప్రభుత్వం పతనంకాకముందే బీహార్‌లో లల్లూప్రసాద్‌యాదవ్ వర్గానికి పరిస్థితి విషమించటం ప్రారంభమైంది. శ్రీ లల్లూప్రసాద్ వి.పి.సింగ్ నాయకత్వం పడిపోకుండా చూడటానికి ఢిల్లీలో విశ్వప్రయత్నాలు చేస్తుంటే శ్రీ వి.పి.సింగ్‌ను పార్టీనుంచి బహిష్కరించాలనే డిమాండ్‌పై కనీసం 51 మంది జనతాదల్ ఎం.ఎల్.ఎ.లు సంతకాలు చేశారు. కేంద్రంలో రాజకీయ పరిస్థితి మారటంతో పార్టీలో లల్లూప్రసాద్ వ్యతిరేకులబలం పెరుగుతున్న సూచనలు కనిపిస్తున్నాయి. వి.పి.సింగ్‌కు బహిరంగంగా మద్దతు ప్రకటించిన దళ్ ఎం.ఎల్.ఎ.ల సంఖ్య కేవలం 40 మాత్రమే శాసనసభలో దళ్ సంఖ్యాబలం 122 శాసనసభాపక్షం నాయకత్వానికి జరిగిన ఎన్నికల్లో శ్రీ లల్లూప్రసాద్ కేవలం 3 ఓట్లు తేడాతో నెగ్గారు. లల్లూ మంత్రివర్గాన్ని అదిలో 30 మంది గల బి.జె.పి, 16 మందిగల జార్ఖండ్ ముక్తి మోర్చా (జె.ఎం.ఎం) బలపరచాయి. 30 మంది ఇండిపెండెంట్లలో 22 మందికూడ ఆయనకు మద్దతు ఇచ్చారు.

ఇందులో 39 మంది గల బి.జె.పి తన మద్దతును ఇదివరకే ఉపసంహరించింది. జనతాదల్ వీలేపక్షంలో దాదాపు సరిసమానంగానే ప్రద్దలు కాగలరనీ, వామపక్షాలు శ్రీ యాదవ్‌ను బలపరచగలవనీ అనుకుంటున్నారు. అధికారంలో భాగస్వామ్యం ఇస్తామంటే జె.ఎం.ఎం ఆయనతో తెగతెంపులు చేసుకోగలదనీ, 30 మంది ఇండిపెండెంట్లలో అరడజను మంది యాదవులు తప్పిస్తే మిగిలిన వారందా ఆయనకు వ్యతిరేకంగా ఓటు చేయగలరనీ అనుకుంటున్నారు. 8 మంది సభ్యులుగల ఐ.పి.ఎఫ్‌కు కూడ శ్రీ లల్లూప్రసాద్‌తో సత్సంబంధాలులేవు. ఈ పరిస్థితిలో పార్టీ చీలితే ప్రత్యర్థివర్గం 71 మంది సభ్యులుగల కాంగ్రెస్ మద్దతుతో తేలికగా మంత్రివర్గం ఏర్పాటు చేయవచ్చనీ, కేంద్రంలో జరిగిన ఏర్పాటువంటి ఏర్పాటే బీహార్‌లో సైతం జరిగే అవకాశం వుందనీ భావిస్తున్నారు.

## విశాల భారతం

### కర్ఫ్యూప్రాంతాల్లోనింగి కెగిసి వెక్కిరిస్తున్న ధరలు

కిలో ఉల్లిపాయలు రు. 40, కిలో కందిపప్పు రు. 40, కిలో టమోటాలు రు. 20 ఇలా నిత్యావసర వస్తువుల ధరలన్నీ సామాన్యుడికి అందక ఆకాశానికి ఎగిరి పోవడం ఏ గల్ఫ్‌లోనో అనుకుంటే పొరపాటే. మన భారతంలో అయోధ్య సమస్య రగిల్చిన చిచ్చులో ఇరుక్కుపోయిన ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలోని పరిస్థితి ఇది. కర్ఫ్యూ విధించిన ప్రాంతాల్లో డజనుకు పైగా ప్రభుత్వ మొబైల్ వాన్లు నిత్యావసర వస్తువులు సరఫరా చేస్తున్నా చాలా ప్రాంతాలకు అందడంలేదు. కొన్నిచోట్ల గంటసేపు దుకాణాలు తెరిచి వుంచుతున్నారు. అయితే ధరలు మాత్రం విపరీతంగా పెంచేసి కర్ఫ్యూను అవకాశంగా వాడుకుంటున్నారు. రోజువారీ కూలీమీద బతికే ప్రజల సంగతి చెప్పనక్కర్లేదు. కొందరయితే కొన్ని రోజులు వస్తులుండవలసిన వచ్చింది. కొన్ని ప్రాంతాల్లో ఇలాంటి వారికి భోజనం పెట్టేందుకు ఆ ప్రాంతవాసులు కలసికట్టుగా పూనుకుంటున్నారు. వసోయ సంఘాలను ఏర్పాటు చేసి, దగ్గరలో వున్న ప్రాంతాల వారి నుండి డబ్బు వసూలు చేసి నిత్యావసర వస్తువులు, కూడా సరఫరా చేస్తున్నారు. కర్ఫ్యూ సడలించినప్పుడు మార్కెట్లన్నీ రద్దీగా తయారవుతున్నాయి. ప్రభుత్వ మొబైల్ వాన్లు మెయిన్ బజార్లలో ఆగిపోవడంతో పక్కన గల్లీలలో వుండే వారిని అక్కడకు రానివ్వడం లేదు. దాంతో వారికి సరుకులు అందడంలేదు. కర్ఫ్యూవున్న ప్రాంతాల్లో పాల పాకెట్లను సరఫరా చేయడం లేదు. పక్కన వుండే పల్లెటూళ్ల నుండి తెచ్చే పాలధర ఊహించనంతగా పెరిగిపోయింది. మళ్లీ ప్రశాంతపరిస్థితి ఏర్పడే వరకు లక్నో వాసులకు ఈ ఇక్కట్లు తప్పవు.

### టెర్రరిస్టులపై తుపాకి గురి పెడ్తున్నమాజీఉగ్రవాది

పంజాబ్‌లో ఇండియన్ నేషనల్ ఆర్మీ, ఐ.ఎన్.ఎ. ఒకటి ఆవిర్భవించింది. పేరును బట్టే దాని వైఖరేమిటో అర్థం అవుతుంది. విశేషమేమిటంటే కరడుగట్టిన ఖలిస్తానీగా ఏడేళ్ల పాటు పనిచేసి మనస్సు మార్చుకున్న సుఖవిందర్‌సింగ్ అలియాస్ కాకా దీనిని ప్రారంభించాడు. టెర్రరిస్టులకు వ్యతిరేకంగా పోరాడడమే ఐ.ఎన్.ఎ. ప్రధాన లక్ష్యం. పంజాబ్ టెర్రరిస్టులు విదేశీ విజంట్లని దేశాన్ని బలహీనపరచడానికి పిక్కుల పేరుతో దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని సుఖ్‌విందర్ ఇప్పుడంటున్నాడు. 'ఆపరేషన్ బ్లూస్టార్' జరగకముందే అతను ఉగ్రవాదులలో చేరిపోయాడు. 1985లో అరెస్టయి, నిర్దోషిగా విడుదలయ్యాడు. ఆ సంఘటనే తనను మార్చివేసిందని, గతమంతా ఒక పీడకలని తను చెపుతున్నాడు. అందుకే పాతపేరును దయాల్‌సింగ్‌గా మార్చుకున్నాడు. అయితే ఇతడు పోలీసుల కిరాయి మనిషన్న ఆరోపణలున్నాయి. దయాల్‌సింగ్ ఎకె-47 రైఫిల్స్‌తో వెళుతున్నా అతడి కారును భద్రతాదళాలు సోదా చేయకపోవడం కూడా దీనికి కొంత బలం చేకూరుస్తోంది. తన కింద 200మంది మెరికల్లాంటి వాళ్లు పనిచేస్తున్నారని టెర్రరిస్టు బాధితులు, జాతీయవాదులిచ్చే విరాళాలతో ఆయుధాలు కొంటున్నామని దయాల్‌సింగ్ చెప్పుకుంటున్నాడు. అవసరమైతే బ్యాంకులు, డబ్బున్న వ్యాపారస్తులను దోచుకుంటామని అన్నాడు. పంజాబ్ ఉగ్రవాదులను దారితప్పినవారని, అందుకని వారిని తమ హిట్‌లిస్టులో చేర్చలేదని, వారిని తప్పదోవ పట్టించిన వారినే శిక్షిస్తామని చెపుతున్నాడు. తన హిట్‌స్టైలిస్టులో ఎల్.కె అద్వానీతో సహా పలువురి మతతత్వవాదుల పేర్లున్నాయని దయాల్‌సింగ్ తెలిపాడు. దయాల్‌సింగ్‌కు దేశభక్తితో ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నాడనేది ఒట్టిదేనని, అతను మారింది కొంచెమేనని, ఇంకా క్రిమినలేనని అతడి వ్యతిరేకులు అంటున్నారు.

### కంప్యూటర్లుదేశానికి తగవా?

ఒక పక్క దేశంలో నిరుద్యోగ సమస్య విపరీతంగా పెరిగిపోతుంటే, దీనిని ఇంకా జటిలం చేసే కంప్యూటర్లను దేశంలో ప్రవేశపెట్టడం సబబేనా? అనే ప్రశ్న తలెత్తుతోంది. దీనిపై విభిన్న రంగాలకు చెందిన నిపుణులు భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. ట్రేడ్ యూనియన్ నాయకుడు, ఎం.పి. అయిన అషిష్‌సేన్ ప్రకారం లేబర్‌ను వదిలించుకునే పద్ధతే కంప్యూటరైజేషన్. యంత్రాల ద్వారా అత్యాధునిక సాంకేతిక విజ్ఞానాన్ని వాడుకోవడంవల్ల అది గ్రామీకుల జీవనోపాధిని దెబ్బతీస్తుందని ఆయన అంటున్నారు. అసలే 50 శాతం జనాభా దారిద్ర్యరేఖ దిగువన వుండగా విపరీతంగా డబ్బు వెచ్చించి కంప్యూటరైజేషన్ చేయడంవల్ల నిరుద్యోగం మరీ పెరిగిపోతుందని శ్రీ సేన్ అభిప్రాయపడ్డారు. కంప్యూటర్ పరిశ్రమకు చెందిన నిపుణులు ఆయన వాదంతో ఏకీభవించడంలేదు. కంప్యూటర్లు విలాసవస్తువైనవి కావని దేశ అభివృద్ధికి, అభ్యున్నతికి ఇవి అవసరమని పేర్కొన్నారు. చమురు, విదేశీ మారకద్రవ్యరూపాయి విలువ పడకుండా చూడాలంటే కంప్యూటర్ అవసరం మెంతయినా వుందని వీరు చెబుతున్నారు అంతేగాక ఉద్యోగాకాశాలను కూడా కంప్యూటర్ రంగ కల్పిస్తుందని, తక్కువ పెట్టుబడితో, ఉన్నత విజ్ఞానలభిస్తుందని వీరి అభిప్రాయం. కంప్యూటరేజన్‌పై భారతీయ కంప్యూటర్ సొసైటీ (సి.ఎస్.ఐ) చర్చను నిర్వహించింది. కంప్యూటర్ల వల్ల ప్రయోజనాలు, నష్టాల గురించి ఇందులో పాల్గొన్నవారు చర్చించారు. చివరకు ప్రభావం ఉద్యోగావకాశాలపై ఎంతో ఉంటుందనే యమై ఒక కమిటీని ఏర్పాటు చేయాలని కంప్యూటర్ రంగానికి చెందిన శాస్త్రవేత్త సూచించారు.

## 'బైంబాంబ్' అయోధ్య!

(1వ పేజీ తరువాయి)

భించారు. మేము దానిని సమాప్తి చేయవలసి ఉంది" అన్నారు.

ఇదిలా ఉండగా అక్టోబరు 28 నుంచి కర్ఫ్యూ అమలులో ఉండడం వల్ల నిత్యావసరవస్తువుల కొరత, ధరలు పెరుగుదల వంటి సమస్యలను ఎదుర్కొంటున్నామని అయోధ్యవాసులు ఫిర్యాదు చేశారు.

బి.ఎస్.ఎఫ్., సి.ఆర్.పి.ఎఫ్, ఐ.టి.బి.పి లకు చెందిన దాదాపు 80,000 పారామిలిటరీ సిబ్బంది నగరంలో పహారా కాస్తున్నారు. కర సేవకుల కార్యక్రమాలను పర్యవేక్షించేందుకు క్లోజ్ సర్క్యూట్ టెలివిజన్ కెమేరాలను అమర్చారు. అవి ఇప్పటికే పనిచేస్తున్నాయి.

నిశ్శబ్ద నిషేధి వాతావరణం అలముకున్న అయోధ్య యుద్ధానికి సన్నద్ధమయినట్లుగా గోచరిస్తోంది.

భద్రతా దళాల బెదిరింపులకు భయపడి పట్టణ ప్రజలు జర్నలిస్టులతో మాట్లాడడానికి జంకుతున్నారు. "దయచేసి మమ్మల్నేమీ అడగవద్దు" అని వారు జర్నలిస్టులతో అంటున్నారు.

అక్టోబరు 30 సంఘటన తరువాత విశ్వహిందుపరిషత్ వైఖరిలో కొంత మార్పు వచ్చింది. కరసేవకులు తమ విధానాన్ని మార్చుకుని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు మరోపంథాను ఎన్నుకోవాలని వి.హెచ్.పి. ప్రధాన కార్యదర్శి శ్రీ అశోక్‌సింఘాల్ విజ్ఞప్తి చేశారు. కరసేవకులు, అయోధ్యప్రజలు ఇక "గెరిల్లా పద్ధతి" అవలంబించగలదని ఉత్తరప్రదేశ్ భజరంగదల్ అధ్యక్షుడు శ్రీ వినయ్‌కథియార్ హెచ్చరించారు.

నవంబరు 2న జరిగిన కాల్పులలో 25 మంది మరణించిన సంఘటనకు సంబంధించి అయిదుగురు ఉన్నతాధికారుల పేర్లతో కొంత మంది కరసేవకులు ఒక "హిట్‌లిస్ట్"ను తయారు చేశారు. హిందూ ఆర్గనైజేషన్, హిందూ రక్ష సమితివాహినిలు చనిపోయిన ఒక్కొక్కరికీ ఒక లక్ష రూపాయల నష్ట పరిహారాన్ని ప్రకటించింది.

ఈ హిట్‌లిస్టులను తాము నమ్మబోమని శ్రీ సింఘాల్, శ్రీ కథియార్ అన్నారు.

కరసేవకులు ప్రస్తుతం వెనుకకు తరలి మందిరనిర్మాణంపై చర్చలు జరిపి ఒక తీర్మానం ఆమోదించిన తరువాత తిరిగి రావలసిందిగా విలేఖరులు కరసేవకులకు విజ్ఞప్తి చేశారు.

అనుకున్న లక్ష్యాన్ని సాధించడానికి తగిన బలం చేకూర్చేందుకు తాము రామమహాయజ్ఞాన్ని చేసినట్లు కరసేవకులు తెలిపారు.

చాలామంది కరసేవకులు పొరుగుగ్రామాలలో ఉండి ధనుర్భాణాలనుకలిగివున్నారని వారు చెప్పారు.

కొన్ని గ్రామాలలో వేలాదిమంది కరసేవకులు ఉన్నారని తమకు సమాచారం అందిందని, అయితే వారు ఆయుధాలనుకలిగివున్నారా లేదా అనేది నిశ్చితంగా తెలీరాలేదని పోలీసువర్గాలు తెలిపాయి.

అయోధ్య, ఫైజాబాద్ పరిసరప్రాంతాలలో కొన్నివేల మంది కరసేవకులు, వి.హెచ్.పి. నాయకులు ఉన్నట్లు మహంత్ నృత్యగోపాల్‌దాస్ విలేఖరులకు చెప్పారు. అయితే వారి పేర్లు తెలపడానికి ఆయన నిరాకరించారు.

"మైనారిటీలరక్షణకు ఎవ్వరు హామీ ఇవ్వలేరు. ప్రభుత్వం, సైనికదళాలు సైతం వారిని రక్షించలేవు. మేము ఒక్కరిమీ మైనారిటీల రక్షణకు హామీ ఇవ్వగలం" అని శ్రీ సింఘాల్, శ్రీ కథియార్ అన్నారు.

### న్యాయవిచారణకు సిద్ధమే

నంద్యాల, నవంబర్ 9:

నంద్యాలలో గత మే1వ తేదీన జరిగిన అగ్నిప్రమాదంలో బాధితుల పునరావాసానికై భూమి కొనుగోలుకు సంబంధించి ఇటీవల వచ్చిన ఆరోపణలపై ఎటువంటి న్యాయవిచారణకైనా తాను సిద్ధంగా ఉన్నానని నంద్యాల రెవెన్యూడివిజనల్ అధికారి శ్రీ సుబ్బారెడ్డి విలేఖరుల సమావేశంలో స్పష్టం చేశారు.

హరిజనులకు నిర్దేశించిన భూమి నిర్ణయంలో ధరల నిర్ణయం, భూమి యజమానులకు డబ్బు చెల్లించడం పట్టపగలే జరిగాయని, ఎటువం

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయుటకై పరాయణము పరమ ధర్మపథములెల్లన్

# ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకులు : 1938-1972

## వీరోచిత విషాదాంతం

**కర్నుడి చావుకు అందరూ కారకులే**

**అరయంగా కర్నుడిన్గె అర్గురిచేతన్**

విశ్వనాథప్రతాప్‌సింగ్ నాయకత్వంలోని నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం కర్నుడి మాదిరిగానే వీరమరణం పొందింది. అధర్మయుద్ధంలో అన్యాయంగా నేలకొరిగిపోయింది. బి.జె.పి., కాంగ్రెస్ పార్టీలు- దేవీలాల్, చంద్రశేఖర్‌లు వన్నిన నిద్రోహ వ్యూహంలో చిక్కుకొని అభిమన్యుడిలా చివరనెత్తుటిబొట్టు వరకూ పోరాడి అకాల మృత్యువు పాతబడింది.

ఏడాది తిరగకముందే ఫ్రంట్ ప్రభుత్వం పతనం కావడంలో 1979 నాటి జనతా ప్రభుత్వ పతన వన్నివేశమే పునరావృతమైనట్టు వెక్కుమందికి కమపించడం నహజం. ఇది కేవలం కాంగ్రెనేతర పక్షాల అంతఃకలహాకాండవల్ల, వ్యయంకృతావరాధంవల్ల సంభవించిన విలయంగా రూపించడమూ నహజమే. అయితే అది పాక్షిక నత్యమే. అంతకుమించిన, ప్రతి ఒక్కరూ గమనించవలసిన వ్యవస్థాగత కారణాలు ఇందులో ఇమిడి ఉన్నాయి. నమాజంలోని భిన్నవర్గాల ప్రయోజనాల మధ్య తలఎత్తిన ఘర్షణలో ప్రాబల్యవర్గాలు తీర్చుకున్న పగకు నిదర్శనంగా, వాటి దురాగ్రహ ప్రతీకార గదామాతానికి చిహ్నంగా విశ్వనాథ ప్రతాప్‌సింగ్ ప్రభుత్వ పతనం చరిత్రలో నిలిచిపోతుంది.

మండల్ నివేదిక అమలు నిర్ణయం తేనెతుట్టెపై విసురుగా విసిరిన రాయిమాదిరిగా నవిచేసింది. తమ పట్టులోని తేనెను కొల్లగొట్టుకుపోతున్నారనే భావన కలిగి అయావర్గాలు తీవ్రంగా తిరగబడ్డాయి. ఆ తేనె తాము పేకరించి పెట్టింది కాదనే నంగతి తెలిసి కూడా దానిని తమ నిర్భాగ్య సోదరులతో పంచుకోవడానికి ఈ వర్గాలు ఇష్టపడలేదు. సాంఘిక పోరా, దర్జా బతుకు కలకాలం తమ కొంగుబంగారంగానే కొనసాగాలనే దురితకాంక్షతో వారు పట్టరాని ఆగ్రహానికి లోనయ్యారు. దాని ఫలితమే అద్వానీ రామరథయాత్ర. అయోధ్యానగరంగా బి.జె.పి. ప్రదర్శించిన నిరాడ్రూపం. విశ్వనాథప్రతాప్‌సింగ్ ప్రభుత్వానికి దాని మద్దతు ఉపనంహరణ. ఈ దశలో ఫ్రంట్ ప్రభుత్వంతో నిధిగా కలిసి రావలసి వుండిన కాంగ్రెస్ పార్టీ అందుకు పూర్తి విరుద్ధంగా ప్రవర్తించడం దాని అభివృద్ధి నిరోధక నిజస్వరూపాన్ని మాత్రమే నిరూపించింది. మండల్, మందిర నివాదాలలో అత్యవనరమైన జాతీయ, సామాజిక కర్తవ్యపాలనలో వి.పి. సింగ్ ప్రభుత్వం ప్రాణ త్యాగానికైనా సిద్ధవడినప్పుడు దానిని ఆదుకోవలసిన అగత్యాన్ని లోక్‌సభలోని మెజారిటీ నభ్యులు, వారి పార్టీలు గుర్తించలేదంటే అది జాతి ప్రగతి రథచక్రాన్ని బలవంతంగా వెనుకకు తిప్పిన పాపానికి ఒడిగట్టాయని బల్లగుద్ది చెప్పవచ్చు. ఈ పాపంలో తొలి వాటా బి.జె.పి.ది, తలవాటా కాంగ్రెస్‌ది.

భారతీయ జనతా పార్టీ స్పష్టంగా మతశక్తుల, ఫ్యూడల్ ప్రాబల్యవర్గాల ప్రతినిధిగా వ్యవహరిస్తున్నది. అందులో అది దాపరికమేమీ ప్రదర్శించడంలేదు. కపటనాటకమాడడంలేదు. మరి కాంగ్రెస్ పార్టీ నంగతి ఏమిటి? అది ఏ సెక్యులరిజానికి, మరే ప్రగతిశీలతత్వానికి ప్రాతినిధ్యం వహిస్తున్నది? అలా వహిస్తూ ఉంటే దాని దాఖలాలు ఎక్కడ? షోకుపల్లి నద్భావనా యాత్రలు, సెక్యులర్ ఉపన్యాసాలు తప్ప సెక్యులర్ ప్రజాస్వామ్యశక్తుల తరపున కాంగ్రెస్ పార్టీ నిలుచున్న నందర్భం లేదనే చెప్పాలి. అన్యులొకరు అలా గట్టిగా నిలబడినప్పుడు వారికి దన్ను నిలబడకపోగా కాళ్లకేంద గోతులు తవ్వి ఏత నంగావించిన మనతను కూడా అది ఇప్పుడు నిస్సిగ్గుగా నిరూపించుకున్నది. తాను ఆడిన ఈ కపటనాటకంవల్లనే కదా దేశంలో మతన్మోత్త శక్తులు మీనం మెలివేసి, వికటాట్టహాసం చేస్తున్నాయనే బాధ కాంగ్రెస్‌కు లేదు. అది ఇలా ప్రవర్తించడంలోని నరమార్థం వేరే ఉంది. రాజీవ్‌గాంధీ నాయకత్వంలో గత ఆరేళ్లుగా కాంగ్రెస్ పార్టీ దేశంలోని మాతన కుబేరవర్గాలకు, అక్రమార్జనావరులకు అంబాసీలకు, విన్ ఛద్దాలకు బ్రహ్మాండంగా గొడుగు పట్టింది. వారి షేర్లకు, పబ్లిక్ ఇన్యూలకు, ముడుపుల ఆకుమడుపులకు విందూమరలు వీచింది. వారి బండారాన్ని బయటపెట్టే ప్రయత్నం గట్టిగా చేసినందుకు ఆ వర్గాలు కాంగ్రెస్‌ను ఒక బ్రహ్మాస్త్రంగా ప్రయోగించి సింగ్ ప్రభుత్వాన్ని మట్టికరిపించారు.

విశ్వనాథప్రతాప్‌సింగ్ ప్రభుత్వ పతన ఘట్టంలో ఫ్యూడల్ ప్రాబల్య కూటాల, మతశక్తుల, ఆధునిక కుబేరవర్గాల విజయ వికటాట్టహాసం వివపించడంలేదా?

అయితే విశ్వనాథప్రతాప్‌సింగ్ కేవలం వోటువేట వ్యూహంలో భాగంగానే ఈ వర్గాలతో కాలుదువ్వారని, వేదవర్గాల మీద ప్రేమతో కాదనే వాదనలో కూడా నిజం లేకపోలేదు. దేవీలాల్‌ను దెబ్బతీయడానికి, బి.సి.ల వోట్లను కొల్లగొట్టడానికే మండల్ కమిషన్ సిఫార్సుల అమలుకు ఆదరాబాదరగా నిర్ణయం తీసుకున్నారని, ముస్లింల వోట్లమీద దృష్టితోనే అద్వానీ రథయాత్రను అడ్డుకున్నారని అయన వేదల పెన్నిధీకాదు, సెక్యులర్ యోధుడూకాదనే విమర్శలో కూడా వాస్తవం లేకపోలేదు. అయినప్పటికీ, తానెందుకోసం చేసినప్పటికీ, తరతరాలుగా అణగదొక్కబడిన అట్టడుగు వర్గాల అభ్యున్నతికోసం, సెక్యులర్ ఆదర్శ విజయంకోసం అధికారాన్ని త్యజించి పోరాడి వోడిన యోధుడుగా విశ్వనాథప్రతాప్‌సింగ్ నిలిచిపోతాడు. ఆయన ఇడనాడి వెళ్లిన అధికార సింహాసనం కోసం ఆరాటపడుతున్న అన్యులందరూ గోతికాడ నక్కలుగానే నమోదు అవుతారు

అలాగని విశ్వనాథప్రతాప్‌సింగ్ ఒక్కడే దేశానికి రక్షకుడని, ఆయన పురుషోత్తముడని చెప్పడం మా ఉద్దేశంకాదు. ఆయన నాయకత్వంలో భారత జాతీయ రాజకీయాలలో తొలిసారిగా నీతిబద్ధ శక్తులు నిలదొక్కుకోవడానికి ప్రయత్నించాయి. కాని నివలమయాయి. ఈ వీరోచిత పోరాటంలో సింగ్ ప్రభుత్వం నీగిపోయినందుకు బాధ పడనక్కరలేదు. ఆయన ఈ ఆదర్శమూర్తిని అరిపోనివ్వకుండా ఇలాగే కాపాడగలిగితే, తన వెంట ఇప్పుడున్న వారిని ఇలాగే నడిపించుకొని వెళ్ళగలిగితే దేశానికి నిజాయితీగలిగిన, నీతికి నిలబడగలిగే సెక్యులర్ ప్రజాస్వామిక శక్తి ఒక్కటి లభించినట్టుకాగలదు.

## బొంబాయిలో అమెచూర్ ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్

ఆరవ ప్రపంచ కప్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ బొంబాయిలో నవంబరు 10 నుండి 17 వరకు జరుగుతాయి. మనదేశంలో అంతగా ప్రచారం, ఆదరణ లేని యీ క్రీడా పోటీలు బొంబాయిలో జరుపుట విశేషం. ఆసియా ఖండంలో బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ జరుగుట యిది రెండవసారి. 1989-90 ప్రపంచ కప్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ ఎక్కడ జరగాలి అనే వర్చు 1989 మార్చిలో నైరోబి నమావేశంలో వచ్చినప్పుడు ఏడు దేశాలు ఆతిథ్యము వహించుటకు ఆసక్తిచూపాయి. క్యూబా, యు.ఎస్.ఎ., సోవియట్ రష్యా, ఫ్రాన్స్, ఐర్లాండ్, పెరూ, ఇండియా పోటీపడగా మనదేశానికి అనుకూలముగా ఎక్కువ నభ్య దేశాలు ఆనక్తి తెలిపాయి. మనదేశం 3, 4 'లీగ్' పోటీలు జరుపుటకు అంగీకరించింది. 1985లో యీ పోటీలు సియోల్ (దక్షిణ కొరియాలో) జరిగాయి. ఈ పోటీల నిర్వహణకు కనీనం కోటి రూపాయల వరకు ఖర్చు అవుతాయి. ఇంటర్నేషనల్ అమెచ్యూర్ బాక్సింగ్ అసోసియేషన్ (ఎ.ఐ.బి.ఎ.) యీ పోటీలు నిర్వహించుటకు అంతర్జాతీయ స్థాయి నిర్వాట్లు చేయవలసిన దిగా కోరింది. ఇండియన్ అమెచూర్ బాక్సింగ్ ఫెడరేషన్ అధ్యక్షులు ఆస్ట్రేలియా దర్పక్షా అర్జనియా, బ్రిగేడియర్ డి.పి.ఎన్ జోన్స్ కృషి ఫలితంగా యీ పోటీలు మనకు లభించాయి. వీరిద్దరికి బాక్సింగ్ రంగంలో మంచి అనుభవం, గౌరవాలు యున్నవి.

బొంబాయి జింఖానా స్టేడియంలో జరిగే యీ పోటీలో యం.ఆర్.ఎస్. సంస్థ పేరు కూడా కలిపి వరల్డ్‌కప్ పోటీ అంటారు. యం.ఆర్.ఎస్. ఆర్థిక నహాయం 50 లక్షల వరకు అందించటకు అంగీకరించింది. స్వతంత్ర స్పోర్ట్స్ రాజేష్‌వాలియా అన్ని హంగులు కలిగిన బాక్సింగ్ రింగు రూపొందించి బహూకరించుతుంది. ఓరియంటల్ ఫైర్ అండ్ జనరల్ ఇన్యూరెన్స్ కంపెనీ పోటీలలో పాల్గొను మమూరు 100 మంది బాక్సర్‌లను 'మెడికల్ కవరీ' అందించును. దూరదర్శన్ యిదివరలో వరల్డ్‌కప్ ఫుట్‌బాల్ వలె యీ బాక్సింగ్ పోటీలను ప్రసారము చేయును. ప్రపంచ అనేక దేశాలు అప్పుడే టి.వి. నెట్‌వర్క్ నిర్వాటు చేనుకున్నాయి. యు.ఎస్.ఎ.లో నేషనల్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్, యితర దేశాలలో టి.బి.ఎస్., ఇ.బి.యు. ఓ.టి.ఆర్.టి. సంస్థలు ప్రసారం చేస్తాయి.

క్యూబా, యు.ఎస్.ఎ., దక్షిణకొరియా, యుగస్లోవియా, మొరాక్కో, నేపాల్, బంగ్లాదేశ్, హాలెండ్, జర్మనీ, సోవియట్ రష్యా, కెన్యా, టాంజానియా, నార్వే, థాయిలాండ్, ఈజిప్టు, ఆస్ట్రేలియా, టర్కీ, బల్గేరియా, పాకిస్తాన్, ఉత్తరకొరియా, జపాన్, ఐర్లాండ్, స్కాట్‌లాండ్, ఇంగ్లాండ్, హంగేరి, కెనడా, ఇండియా 27 దేశాల నుండి మమారు వందమంది క్రీడాకారులు యీ పోటీలలో పాల్గొంటారు. ఈ పోటీల ప్రథమ దశలో క్యూబా, హవానా దేశాలు అత్యధిక విజయాలు సాధించాయి. 57 కేజీల విభాగంలో అర్నాండోమోసా, 75 కేజీల విభాగంలో ఒరెస్టెస్ సోలానో, 63.5 కేజీల విభాగంలో కేకలారియో డ్యూరగల్, 81 కేజీల విభాగంలో రాబర్టో అల్వర్జ క్యూబా తరపున గెల్చారు. గత నెలలో డబ్లిన్‌లో జరిగిన రెండవ లీగ్ పోటీలలో క్యూబా నాలుగు స్వర్ణపతకాలలో మూడు కైవనం చేసుకున్నది. 60 కేజీల విభాగంలో జాలియోగొంజలస్, 67 కేజీల విభాగంలో జా ఆన్ పెర్నాండస్, 91 కేజీల విభాగంలో ఫ్లెక్స్ సెవాన్ విజేతలు వాల్గల బంగారువతకం జి.డి.ఆర్.కు చెందిన రికోకోలూటా 51 కేజీల విభాగంలో గెల్చాడు. ఇప్పటి వరకు క్యూబా ఎనిమిది బంగారు పతకాలలో ఏడు గెల్చింది.

ఈసారి పోటీలో నూపర్ హెవీ వెయిట్ విభాగంలో గట్టి పోటీయుండగలదు. ప్రపంచ అగ్రగామి అమెచూర్ బాక్సరులు యీ పోటీలో పాల్గొంటారు. క్యూబా వాసి రాబర్టోబాల్డో, కెనడాకు చెందిన వెర్నన్ లింక్లటరీ, యు.ఎస్.ఎ.కు చెందిన రోరీ కెల్లాన్, జర్మనీకి చెందిన, ప్రస్తుత ఐరోపా ఛాంపియన్ ఆండ్రూస్ స్కిండిడెర్‌లు మంచి పోటీ పడగలరు.

మనదేశం యిటీవల బీజింగ్ ఆసియా క్రీడోత్సవాలలో బాక్సింగ్ నందు విఫలమయినది. ఆశించిన పతకాలు సాధించలేదు. ధర్మేందర్ యాదవ్, అరూల్‌వనన్, మనోజ్ పంగ్లే, కుల్వంత్‌సింగ్‌లు మొదటిలోనే నిరాశ కలిగించారు. ముకుంద్ మల్లేకర్, గోపాల్‌దేవాంగ్‌లు మంచి ప్రతిభ చూపారు. మన బాక్సింగ్ వీరులు నైపుణ్యము కలిగియుండియు, బాక్సింగ్ పోటీలు కావలసిన తిరుగుబాటు పద్ధతి అలవరించుకోలేదు. ఆధునిక పద్ధతి అలవరుచుకోవాలి. రేపు బొంబాయి పోటీలలో మనవీరులు విజయం సాధించాలంటే ఎంతో శ్రమ, పట్టుదలతోబాటు, ఆలోచన కలిగిమెలగాలి.

బొంబాయి జింఖానా స్టేడియంలో యీ పోటీకై ప్రత్యేక 5000 మంది ఆశీనులగునట్లు సీటింగ్ నిర్వాట్లు చేసారు.

1838లో క్వీన్స్‌రూల్సు ఏర్పడినవి. బ్రిటన్, జాక్సన్, పిడుర్స్ (1805), గుల్టీ (1808) గ్రిబ్, స్ప్రింగ్ (1823) ఆనాటి బాక్సింగ్ వీరులు. బాక్సింగ్ 'గ్లవ్సు'తో పోరాడుట క్వీన్స్‌బరీకి చెందిన మార్క్విస్ ప్రవేశపెట్టాడు. బాక్సింగ్ పోటీలలో లైట్‌హెవీ వెయిట్ (1903) మిడిల్ వెయిట్ (1884), వెల్టర్ వెయిట్ (1892), లైట్ వెయిట్ (1868), ఫీదర్ వెయిట్ (1889), బాంటమ్ వెయిట్ (1888), ఫ్లై వెయిట్ (1909)లో అమలులోనికి వచ్చాయి. ఇంగ్లాండు, అమెరికాలో విశేష ప్రచారం పొందినవి. ప్రొఫెషనలిజం, ప్రైజ్ మనీ పోటీలు భారీగా జరుగుచుండెడివి. 1962లో పాటర్‌సన్-లిస్టన్ (4,500,000 డాలర్లు), 1964 క్లే (మహమ్మద్ అలీ) లిస్టన్ (3,640,000 డాలర్లు), 1960, 1961లలో పాటర్‌సన్-జాన్‌సన్ (2,251,161, 2,544,000 డాలర్లు), 1958లో రాబిన్‌సన్ బాసిలియో (1,400,000 డాలర్లు) పోటీలు సంచలనం కలిగించాయి,

బాక్సింగ్ రంగంలో అమెచ్యూర్ బాక్సింగ్‌కు అంతగా ప్రాధాన్యత లేదు 1885 నుండి అమెచ్యూర్ పోటీలు జరుగుచున్నవి. 1939కు పూర్వము ప్రపంచ నమాఖ్య పేరు 'ఫెడరేషన్ ఫ్రాంకైజ్ డి బాక్సి' అనియుండెడిది. రెండవ ప్రపంచ యుద్ధము తర్వాత 1946లో లండన్‌లో జరిగిన నమావేశం ఫలితంగా 1948 లండన్ ఒలింపిక్స్‌లో బాక్సింగ్ ప్రవేశపెట్టబడినది. యూరోపియన్ అమెచ్యూర్ ఛాంపియన్ షిప్ 1924లో ప్రారంభమయినవి. బాక్సింగ్ చైనా, బాక్సింగ్ థాయి పద్ధతులు నేరుగాయుండును. అవి స్థానిక క్రీడగా ఆ దేశాలలోయున్నది.

బాక్సింగ్ ఒక విచిత్ర క్రీడ. మగవాడు నమర్థత నిరూపించుకోగల పోటీ. నామాన్యునికి అందుబాటులో లేని యీ క్రీడ అమెరికా, ఐరోపా దేశాలలో ఎంతో ప్రచారము కలదు. కొన్ని లక్షల మంది అభ్యసించుచున్నారు. మనదేశంలో అంతగా ఆదరణ పొందకపోవుట మనలోయున్న పిరికితనం ఏమో!

-ముకరమ్

## అయస్కాంత చికిత్స

సోవియట్ శాస్త్రవేత్తలు రూపొందించిన అలిన్, నూగ్ అయస్కాంత ఉపకరణాలు అనేక రోగాలను కుదర్చడంలో అమోఘంగా పనిచేయగలవని, వాటివల్ల యితర విధాలైన దుష్ఫలితాలు కలగవని తేలింది. ఈ పరికరాలను ఢిల్లీ అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శనలో ప్రదర్శించనున్నారు.

గాయాలు, ఎముకలు విరగడం, కీళ్ల వ్యాధులు, తుంటి నొప్పులు వగైరాల రోగాలను నయం చేయడానికి అయస్కాంత క్షేత్రాన్ని స్పృశించి, శరీరంలోని జైవిక క్రియాశీల కేంద్రాలచేత యీ పరికరాలు శక్తిమంతంగా పనిచేయిస్తాయి. వ్యాధులకేగాక క్రీడాకారులకు శిక్షణనిచ్చే నందర్భంగా వారి కండర నామర్థ్యాన్ని పునరుద్ధరించడంలో కూడా యీ సాధనాలు ఎంతో బాగా తోడ్పడుతున్నాయి. ప్రసూతి, గుండెజబ్బులు, మెదడు, పెన్నువూన, నాడీమండలాలకు గాయాలు తగిలినప్పుడు కూడా వీటి ఉపయోగం ఎంతగానో ఉన్నది. అనేక సోవియట్ వైద్యశాలలు యీ పరికరాలను వాడడా రంభించాయి. అలాగే రక్తపోటు, గుండెపోటు, శరీర చలన సంబంధిత వ్యాధులు, గాయాలు, ప్రసూతి వగైరాలలో యీ పరికరాల వినియోగంవల్ల 80 శాతం మేరకు పర్యవసితాలు లభిస్తున్నాయి. ఈ రెండు సాధనాలు ప్రస్తుతం అనేక దేశాలలో వాడకంలోనున్న అయస్కాంత చికిత్సా సాధనాలకంటె మెరుగైన పని రుజువయింది.

ఇన్‌గిత్ అను పరికరం రోగిపై నిర్ధారిత చికిత్సా పద్ధతి సమర్థవంతంగా పనిచేస్తున్నదా, లేదా అను విషయాన్ని వెనువెంటనే ఖచ్చితంగా తేల్చి చెబుతుంది. ఏ వ్యాధి అయినా మానవ శరీరం, లేదా అందలి ఒక భాగంలోగల జలనమతూకాన్ని చెడగొడుతుంది. శరీర మందలి కణజాలం గ్రహించే జలస్థాయిని ఇన్‌గిత్ పరికరం నిర్ధారిస్తుంది.

శరీర కణజాల జలనమతూకం సాధారణీకరణను, లేదా దాని తరుగుదలను నిర్దిష్టంగా కొలిచి, చికిత్సా పద్ధతి సామర్థ్యాన్ని యీ పరికరం ఎప్పటికప్పుడు తెలుపుతుంది.

## ఐక్యప్రతిఘటనే మతహింసకు మందు

అద్వానీ రథయాత్ర-దేశంలో ఉద్రిక్తత, అద్వానీ అరెస్టు, భారత్ బంద్, ఆస్తుల విధ్వంసం, అమాయకులపై దాడులు బాబ్రీమసీదు విధ్వంసం- కరసేవకులపై కాల్పులు, మైనారిటీలపై దాడులు, హత్యలు, మతమర్షణలు, కర్ఫ్యూలు.

గత వెలోలాలకు పైగా భారత పత్రికలలో ప్రముఖంగా ఉంటున్న వార్తలు ఇవే. వీటివలన భారత రాజకీయ, ఆర్థిక, సాంఘిక, సామాజిక రంగాలలో ఎన్నో మార్పులు, అస్తవ్యస్తపరిస్థితులు, కల్లోలం ఏర్పడ్డాయి.

రామజన్మభూమి-బాబ్రీమసీదు సమస్య రాజకీయ, ఆర్థిక సామాజిక రంగాలపై ప్రభావం వేయడమేకాకుండా, సామాన్యపౌరుని మనుగడను ప్రశ్నార్థకంగా మార్చి వేసింది. ఇప్పటికే కొన్నివందల మంది ఈ మారణహోమంలో బలిపశువులయ్యారు. ఎన్నోకోట్ల రూపాయల ఆస్తులు ధ్వంసమయ్యాయి. అయినప్పటికీ ఈ మంటలు ఆరిపోయే నూచనలు కనిపించటంలేదు. ప్రస్తుతం ఏర్పడ్డ పరిస్థితుల నుండి రాజకీయస్వార్థపరులు ప్రయోజనం పొందాలని చూస్తున్నారు. కల్లోల జలాల్లో చేపలు పట్టుకోవాలని ప్రయత్నిస్తున్నారు. మతసామరస్యానికీ, సద్భావనకు, సెక్యులరిజానికి ఎవ్వరికీవారే వారసులుగా ప్రకటించుకుంటున్నారు.

కానీ ఎవ్వరూ ప్రజలకు రక్షణ కల్పించటంలో శ్రద్ధచూపటంలేదు. ప్రభుత్వాలు, పాలకవర్గ పార్టీలన్ని ఇందులో పోరంగా విఫలమయ్యాయి. ప్రతిపక్షాలు ప్రభుత్వాలకు పలహాలిచ్చే పెద్దలుగా వ్యవహరిస్తున్నారు. మతకలహాలను ఎదుర్కోవడానికి ప్రజలను భాగస్వాములను చేయాలని కొందరు 'వామపక్ష' పార్టీల నేతలు ప్రభుత్వానికి 'విజ్ఞప్తి' చేస్తున్నారు. 'కమ్యూనిస్టు' ఉద్దండులు కర్ఫ్యూ ప్రాంతాలలో శాంతి యాత్రలు చేస్తున్నారు. మరికొంతమంది కాంగ్రెస్ నేతలు గాయపడినవారికి ఆసుపత్రులలో పండ్లు పంచిపెడుతున్నారు. కొంతమంది నిజాయితీగానే మతతత్వాన్ని వ్యతిరేకిస్తూ ప్రకటనలు చేసేవరకు పరిమితమవుతున్నారు.

మరోప్రక్కన ప్రభుత్వాల పెద్దల పర్యటనలు ఉచిత విద్యుత్ పంపిణీ కార్యక్రమాలు షరా మామూలే. ఈ తతంగాలు ఏవీకూడ కత్తిపోట్లు, గృహదహనాలు, బాంబుదాడులు, సజీవదహనాలు ఆపలేకపోతున్నాయి. రక్తంప్రవాహాలా ప్రవహిస్తూనే ఉన్నవి. పోలీసు, సైన్యం పహారా పీడలనే ఇవన్నీ జరుగుతున్నది. తుపాకులు, కర్ఫ్యూలు ఈ దారుణాలను ఆపలేకపోతున్నాయి. ప్రజలందరిని ఇండ్లల్లో నుండించి పరిస్థితి ప్రశాంతమని, అదుపులో ఉన్నదని ప్రభుత్వాలు ప్రకటిస్తున్నాయి. శ్మశాన శాంతికి కాపలాకాస్తున్న ప్రభుత్వాలు గొప్పలు చెప్పుకుంటున్నాయి.

దేశంలోని ఏ పట్టణంలోనైన, గ్రామంలోనైన అన్ని మతాల ప్రజలు పందల పిండ్ల నుండి సంఘర్షణలు లేని సహజీవనాన్ని సాగిస్తున్నారు. మతోన్మాదులు సృష్టిస్తున్న మతకలహాల సమయాలలో కూడా ఒకరి కొకరు సాయపడుతున్నారు. సానుభూతితో వ్యవహరిస్తున్నారు. ప్రజలు ఎన్నడూ మత ఘర్షణకు పూనుకోవటంలేదు-హత్యలు దాడులు చేసుకోవలంలేదు.

అయితే ప్రస్తుతం జరుగుతున్న ఈ దారుణాలకు బాధ్యులు ఎవ్వరూ? హత్యలకు కారకులై లెవ్వరూ? అనే ప్రశ్నలు వెనువెంటనే రాకమానవు.

దేశంలో ఆర్థిక, రాజకీయ సంక్షోభం తీవ్రతరమై, ప్రజల మౌలిక సమస్యలను పరిష్కరించలేని పాలకవర్గాలు ప్రజలను కులాలుగా, మతాలుగా, ప్రాంతాలుగా, భాషాభేదాలుగా విభజించి తమ అధికారానికి ప్రమాదం లేకుండా చూసుకుంటున్నారు. 1970 ప్రాంతం నుండి ఈ ధోరణులు తీవ్రమై ఈనాటికీ అది తారస్థాయినందుకున్నది. అధికారంలో ఉన్నవారు దానిని కాపాడుకోవడంకోసం, ప్రతిపక్షంలో ఉన్నవారు అధికారం చేజిక్కించుకోవడం కోసం కుల మత భాష, ప్రాంతీయబేధాలను వాడుకుంటున్నారు.

ఈ దేశంలోని సకల రోగాలకు కాంగ్రెస్ 'క్రిములే' కారణమైనట్టు, ఈనాడు విశ్వరూపం ధరించిన మతోన్మాదానికి కూడా కాంగ్రెస్ విత్తులు వేసింది. రామజన్మభూమి రక్తపాతంలో రాజీవ్‌గాంధీ కూడా ప్రధానభాగస్వామియే. 1989 ఎన్నికల ప్రచారాన్ని శ్రీ రాజీవ్, ఈనాటి అల్లకల్లోలానికి కేంద్రమైన అయోధ్య సమీపంలోని ఫైజాబాద్‌లో ప్రారంభించి, రామరాజ్య స్థాపన కోసం ప్రతిజ్ఞ చేశారు. 'జై భజరంగ్ బలి' అనే ఉన్మాద నినాదంతో తన ఉపన్యాసాన్ని ముగించాడు. అదేవిధంగా హిందూవులలో హిందూ మతతత్వాన్ని రెచ్చగొట్టి ఓట్లు దండుకోవటానికి మాసిన రాజీవ్‌గాంధీ కంటె మతోన్మాది ఇంకెవరుంటారు. అప్పటివరకు మూసిఉన్న వివాదస్పదమైన మసీదు తాళాలను 1986 లో తెరిపించి 'హిందూ' మతోన్మాదానికి ఆజ్యంపోసిన ఘనత రాజీవ్‌గాంధీదే.

ఇకపోతే బి.జె.పి. బహిరంగంగానే హిందూమతోన్మాదాన్ని రెచ్చగొట్టడానికి కంకణం కట్టుకున్నది. అందుకు సంబంధించి ఒక పథకం ఏకారం శిలాపూజలు, శిలాన్యాస, రామజ్యోతుల యాత్రలు, అద్వానీ రథ యాత్రల పేరుతో హిందువుల నరనరాన విషాన్ని ఎక్కించారు. 'కరసేవ'తో అది ఈనాటి కల్లోలానికి దారితీసింది. ఆయన ఈ అదర్శమూర్తిని అరిపోనివ్వకుండా ఇలాగే కాపాడగలిగితే, తన వెంట ఇప్పుడున్న వారిని ఇలాగే నడిపించుకొని వెళ్ళగలిగితే దేశానికి నిజాయితీగలిగిన, నీతికి నిలబడగలిగే సెక్యులర్ ప్రజాస్వామిక శక్తి ఒక్కటి లభించినట్టుకాగలదు.

మహమ్మరి అవతారమెత్తింది. మతానికి రాజకీయాల రంగు పులిమి ఓట్లు పొంది అధికారానికి రావడానికి చేస్తున్న వరయజ్ఞం ఇది.

ఈ రాజకీయ నేపథ్యమే అన్నదమ్ములుగా ఉంటున్న హిందూ-ముస్లింలను శత్రువులుగా మార్చివేసింది. ఇందులో అధికారం పొందుతున్న, వెలగబెట్టిన రాజకీయపార్టీలన్ని భాగస్వాములే.

రాజకీయ పార్టీల ప్రయోజనాలే రక్షణకు హిందూ మతోన్మాదులు, ముస్లిం మత చాందసవాదులు ప్రజలను రెచ్చగొట్టి కలహాలకు దించుతున్నారు. కానీ అనేకసార్లు కిరాయి గూండా గ్యాంగులతో ఈ దాడులను చేస్తూ మారణహోమాన్ని సృష్టిస్తున్నారు.

ప్రస్తుతం రామజన్మభూమి-బాబ్రీమసీదు వివాదంతో దేశంలో ఊచకోత జరుగుతుంటే పరిష్కారమార్గాలు, సూచనలు, చర్చల పేరుతో రాజకీయ పార్టీలు ప్రజలను తప్పదోవ పట్టిస్తున్నాయి. కోర్టు తీర్పులకు కట్టుబడాలని ప్రభుత్వాలు, చర్చలతో పరిష్కారంచేసుకోవాలని ప్రతిపక్షాలు విజ్ఞప్తులు చేస్తున్నాయి. ఇవివిరికాదా సమస్యను పరిష్కరించకోపోగా మరింత ఈ సమస్య జటిలం కావడానికే కూడ తోడ్పడుతున్నాయి.

మరికొంతమంది మేధావులు నిజాయితీగానే ఈ సమస్యకు మధ్యేమార్గాన్ని పాటించాలని సూచిస్తున్నారు. రామజన్మభూమి బాబ్రీమసీదు వివాదస్పదస్థలాన్ని జాతీయ చిహ్నంగా ప్రకటించాలని అభిప్రాయపడుతున్నారు. ఈ సమయంలో ఈ ప్రతిపాదనలు, సమస్యకు తక్షణ పరిష్కారాన్ని సాధించలేవు. దీర్ఘకాలికంగా కూడా ఇవి పరిష్కారమార్గాలు కావు. పైకి ఇది సెక్యులర్ పరిష్కారంగా కనిపించినప్పటికి ఇది చాలా ప్రమాదకరమైనది. ఒకవేళ దీనికి అంగీకరిస్తే, దేశంలో ఉన్న మసీదులన్ని జాతీయ చిహ్నాలుగా మారిపోక తప్పదు. రామజన్మభూమి-బాబ్రీమసీదు వివాదస్థలాలంటివి విశ్వహిందూపరిషత్ లిస్టులో 152 ఉన్నాయి. విశ్వహిందూపరిషత్ ఒక్కదాని తర్వాత మరొక విధానాన్ని లేవతీయడానికి పథకం సిద్ధం చేసుకున్నది. ఆ విధంగా ముస్లింలు తమకున్న ప్రజాస్వామిక హక్కును కోల్పోతారు. ఈ చర్య హిందూ మతోన్మాదులకు మరింత ఉత్తేజాన్ని అందించి మైనారిటీలపై మరిన్ని దాడులకు మార్గం సుగమం చేస్తుంది. దానితో మైనారిటీలు ఈ దేశంలో ఈ మాత్రమైనా మనుగడ సాగించడం దుర్భరం కాగలదు. దీని ప్రభావం ఇతరదేశాలలో, ముఖ్యంగా ముస్లిందేశాలలో స్థిరపడి ఉన్న హిందూవుల పరిస్థితులలో దారుణమైన పరిణామాలు సంభవించగలవు. ఇప్పటికే బంగ్లాదేశ్‌లో ఆ సంకేతాలు మనకు కన్పిస్తున్నాయి. హిందువులు మెజారిటీగా ఉన్న ప్రాంతాలలో దాడులు తీవ్రమయ్యాయి. బంగ్లాదేశ్ అంతటా కర్ఫ్యూలు విధించాల్సి వచ్చింది.

రామజన్మభూమి-బాబ్రీమసీదు లాంటి వివాదాలకు తావులేకుండా ప్రభుత్వం ఒక నిర్దిష్ట విధానాన్ని అవలంబించాలి. చరిత్ర, మత విశ్వాసాల ఆధారంగా వివాదాలకు అంగీకరించకూడదు. ప్రస్తుతం ఉన్న దేవాలయాలు, మసీదులు యథాతథంగా కొనసాగాలి. ఇందులో కోర్టులు, పార్టీలు, సంస్థలు జోక్యం చేసుకోకూడదు. దీనికి సంబంధించి రాజ్యాంగ నవరణలు తీసుకురావాలి. ఆ విధంగా దానికి శాసనరూపం వ్యాలి.

ఏ నమయంలోనైనా మతకలహాలు జరిగితే సద్భావనాయాత్రలు, మతసామరస్య ప్రదర్శనలు, పేపరు ప్రకటనలకు పరిమితం కాకుండా, నిజంగా ప్రజలకు రక్షణ కల్పించే కార్యక్రమాలు చేపట్టాలి. మత భేదం లేకుండా ప్రజలందరిని ఆత్మరక్షణ బృందాలుగా ఏర్పరచి మతోన్మాదుల దాడులను ప్రతిఘటించాలి.

సెక్యులరిజం, హిందూ ముస్లిం భాయి భాయి అంటున్న పార్టీలు సంస్థలు మతకలహాలు జరిగే ప్రాంతాలకు వెళ్లి, వాళ్ళక్కడే ఉంటూ అరాచకశక్తులను ఏ మతం వారైనా సరే గ్రిప్పుకొట్టి ప్రజలలో ఆత్మవిశ్వాసాన్ని కలిగించాలి. 1944 లో జరిగిన మతకల్లోలాలలో ఉమ్మడి కమ్యూనిస్టుపార్టీ ప్రజలను ఆత్మరక్షణ బృందాలుగా ఏర్పరచి మతోన్మాదులను తరిమికొట్టిన చరిత్ర మన కళ్లముందున్నది.

ప్రస్తుతం మనం ఎదుర్కొంటున్న మతోన్మాద దాడులకు వ్యతిరేకంగా ఆ అనుభవాలను మనం ఉపయోగించుకోగలగాలి. ఈ బ

# మైనారిటీల మెప్పుకోసం ముప్పు తెచ్చుకున్నారు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, నవంబర్ 9:
మైనారిటీ ఓట్లకోసం శ్రీ రాజీవ్‌గాంధీ పోషించిన మతతత్వం వల్ల ఆయన గత ఎన్నికలలో ఓడిపోయాడనీ, అలాగే శ్రీ వి.పి.సింగ్ కూడా మైనారిటీ సంతుష్టీకరణ విధానంవల్లనే పదవి పోగొట్టుకొన్నాడనీ, భవిష్యత్తులో ఎవరైనా ఇలాగే అధిక సంఖ్యాకుల మత విశ్వాసాలను కాలరాయడానికి ప్రయత్నిస్తే వీరికి పట్టిన గతే పడుతుందనీ భారతీయ జనతా పార్టీ రాష్ట్రశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ బండారు దత్తాత్రేయ అన్నారు. గురువారం నాడు జరిగిన పత్రికా విలేఖరుల సమావేశంలో ఆయనతో పాటు బి.జె.పి. శాసన సభ్యుడు శ్రీ బద్దంబాల్‌రెడ్డి, మాజీ శాసనసభ్యుడు శ్రీ ఇంద్రసేనారెడ్డి పాల్గొన్నారు. శ్రీ వి.పి.సింగ్ ఏకపక్ష నిర్ణయాలను అమలు పరచాలని ప్రయత్నించినందువల్ల స్వంత పార్టీలోనే అసమ్మతిని పెంచుకొన్నాడనీ, 11 నెలల పరిపాలనలో ప్రతి రెండునెలలకీ ఒకసారి ప్రభుత్వం సంక్షోభాలను ఎదుర్కోవాల్సి వచ్చిందనీ ఆఖరికి మండల్ కమీషన్ సిఫార్సుల అమలు విషయం ఆయన స్వంత పార్టీ వారికి కూడా తెలియపర్చకుండా ఏకపక్షంగా ప్రకటించాడనీ వారు పేర్కొన్నారు.

శ్రీ వి.పి. సింగ్ అధికారంలోకి వచ్చినప్పటి నుండీ మైనారిటీలకూ, వెనుకబడ్డతరగతుల వారికీ ఏకైక నాయకుడు కావాలనీ, మళ్ళీ వచ్చే ఎన్నికల్లో అధిక సీట్లతో గెలవాలనీ ప్రయత్నించాడే తప్ప ప్రజా సమస్యలను గురించి అసలే పట్టించుకోలేదని శ్రీ బద్దం బాల్‌రెడ్డి విమర్శించారు. పంజాబ్, కాశ్మీర్, అస్సాం తదితర సమస్యల విషయంలో భారతీయ జనతాపార్టీ నలహాలను త్రోసివుచ్చాడని, ఆయన పేర్కొన్నారు.

రామమందిర నిర్మాణానికి వెళ్ళిన కరసేవకులపై జరిగిన దౌర్జన్యాలకి నిరసనగా నేడు భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో ఒక స్కూటర్ ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీలో 200 మంది కార్యకర్తలు పాల్గొన్నారనీ, పాత ఎం.ఎల్.ఎ. క్వార్టర్స్ నుండి బయలుదేరిన ఈ ర్యాలీలో పలువురు బి.జె.పి. నాయకులు పాల్గొన్నారనీ వారు తెలిపారు. ఆర్.టి.సి. క్రాస్ రోడ్ వద్ద శ్రీ వి.పి.సింగ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా శ్రీయుతులు బండారు దత్తాత్రేయ, బద్దం బాల్‌రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, టి.పాంటమూర్తి, ఎం. సత్యనారాయణ, సుధాకరశర్మ లక్ష్మణ్ తదితర నాయకులను పోలీసులు అరెస్టు చేశారనీ వారు తెలిపారు.

## పుల్లారెడ్డి ఆగమనం

శ్రీరామమందిర నిర్మాణానికి కరసేవకుడిగా రాష్ట్రం నుండి వెళ్ళిన విశ్వ హిందూ పరిషత్ అధ్యక్షులు శ్రీ జి. పుల్లారెడ్డి నగరానికి తిరిగి చేరుకున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని సహస్‌పూర్‌లో గత నెల 27న అరెస్టు అయిన శ్రీ పుల్లారెడ్డి 10 రోజులపాటు కస్టడీలోనే ఉన్నారు. బుధవారం రాత్రి ఆయన నగరానికి వచ్చినప్పుడు శ్రీయుతులు బండారు దత్తాత్రేయ, బద్దం బాల్‌రెడ్డి, వై. రాఘవులు, గుండేరావు, లక్ష్మీనాథాచార్యులు, సుధాకరశర్మ తదితరులు ఘనస్వాగతం తెలిపారు.

# పదకొండోగడిలోనే పాముకాటు!

దినదినగండం నదేల్చాయుష్కులా సాగిన వీపీ పాలన 11 నెలల అనంతరం నవంబర్ 7న లోక్‌సభ విశ్వాసం కోల్పోయింది. ప్రజలు ఆశలు చెల్లాచెదరయ్యాయి. కేంద్రంలో ఏర్పడిన ద్వితీయ కాంగ్రెసేతర ప్రభుత్వం కూడా అర్థంతరంగానే నిష్క్రమించటంతో ఈదేశంలో కాంగ్రెసేతర శక్తులకు మనుగడ కష్టమనే ప్రశ్న ప్రజలలో ఉదయించింది. ఏదేమైనా మన ప్రజాస్వామ్యం సాగను మరోసారి బట్టబయలైంది.

వి.పి.సింగ్ తాత్కాలికంగా ఓడిపోయినా ఒకరకంగా శాశ్వత విజయం సాధించారని చెప్పుకోవచ్చు. లోక్‌సభలో ఓటింగ్ రూపంలో ఓటమిపాలైనా, నైతికవిలువలపరంగా విజయం సాధించారు.

89 డిసెంబర్ 3న తేదీన ప్రధానిగా పదవీస్వీకారం చేసిన అనంతరం వి.పి. అడుగడుగునా అనేక అవరోధాల్ని ఎదుర్కొన్న 60 గడుల వైకుంఠపాళి ఆటలో చివరకు 11వ గడిలోనే పాముకాటుకు గురై యదాస్థానానికి చేరుకున్నారు.

వి.పి.సింగ్ ప్రధానిగా ప్రమాణస్వీకారం చేయడమే నాటకీయంగా జరిగింది. తాను ప్రధానమంత్రికావాలనీ, వి.పి.సింగ్ కాకూడదని కంకణం కట్టుకున్న చంద్రశేఖర్ చివరకు దేవీలాల్ ప్రధాని కావటానికి తప్పనిసరి పరిస్థితులలో అంగీకరించారు. జనతాదల్ నాయకుని ఎన్నికరోజున వి.పి. దేవీలాల్ పేరును ప్రతిపాదించటం, దేవీలాల్ లేచి తిరిగి వి.పి. పేరును ప్రతిపాదించడం అంతా నాటకపక్కీలో జరిగింది. దేవీలాల్‌ని అంగీకరించి, వి.పి.ని వ్యతిరేకించిన చంద్రశేఖర్ అనుకోని సంఘటన జరిగిపోవటంతో ఖిన్నుడై అప్పటినుంచి వి.పి.పై పగపట్టి కాటు వేయడానికే కాచుకుకూర్చున్నాడు. అయితే విస్తాదకర విషయం ఏమిటంటే వి.పి.సింగ్‌కి ప్రధాని పదవి కట్టబెట్టడంతో సూత్రధారిగా కీలకపాత్ర నిర్వహించిన దేవీలాల్ చివరకు పదవీ వూడబెరకడంలో కూడా కీలకపాత్ర నిర్వహించారు. జనతాదల్‌కు పెద్దన్నగా వ్యవహరించుకున్న దేవీలాల్ అస్థాయి వినాశనానికి పెద్దన్నగా నవిచేశారు.

మొదట్లో వి.పి.సింగ్‌ని గట్టిగా బలపరిచి, నమర్థించిన దేవీలాల్, అటుపు సాగనివ్వకోవడంతో చివరకు వి.పి.ని గట్టిగా వ్యతిరేకించాల్సిన పరిస్థితి వచ్చింది. మేహాంలో నానాభీభత్సం సృష్టించి, అరాచకం సృష్టించిన ఆయన పుత్రరత్నం చౌతాలాని గద్దెదిగిపోవలసిందిగా జనతాదల్ కమిటీ కోరడంతో దేవీలాల్ ఆగ్రహోదగ్రులయ్యారు. నాకోడి కూయపోతే తెల్లవారదు, నేను లేకపోతే జనతాదల్ లేదు అనే ధోరణితో ఉపప్రధాని పదవికి రాజీనామా చేశారు. జనతాదల్ ముఖ్యమంత్రులు, ఆస్థాని పెద్దలు బ్రతిమిలాడి, భంగపడి, చివరకు కాళ్ళావేళ్లపడి వచ్చిచెప్పడంతో ఆయన రాజీనామాను ఉపసంహరించుకున్నారు. అదిదంగా వి.పి. పాముకి దొరక్కుండా ఆగడి తప్పించుకున్నారు.

తిమ్మిని బమ్మి, బమ్మిని తిమ్మి చేసి మేహాంలో చౌతాలా విజయం సాధించి, పారాత్తుగా ఒకరోజు హర్యానాలోకి అడిరోహించారు. ఇది మళ్ళీ కేంద్ర ప్రభుత్వ పక్షోభానికి దారితీసింది. విజువల రాజకీయాల పరిక్షణకు పాటుపడతామని ప్రకటించిన వి.పి.సింగ్‌కి ఇది కంటగింపైంది. చౌతాలా నియామకానికి నిరసనగా జనమోర్చాకు చెందిన అరిఫ్‌మహమ్మద్, అరుణ్‌నెహ్రూ, సత్యపాల్‌మాలిక్ తదితరులు మంత్రి పదవులకు రాజీనామాలు సమర్పించారు. దేవీలాల్ చౌతాలా వువర్నియామకాన్ని గట్టిగా సమర్థించారు. ముందుసుయ్యి, వెనుక గొయ్యిగా పరిస్థితి ఉండటంతో మనస్థాపం చెందిన వి.పి. తన పదవికి రాజీనామా చేశారు. అయితే ఈ రాజీనామా పత్రాన్ని రాష్ట్రపతికి గాకుండా పార్టీ అధ్యక్షునికి సమర్పించారు. చివరకు పెద్దలు అందరూ నచ్చచెప్పడంతో ప్రధాని రాజీనామాను ఉపసంహరించుకున్నారు.

దేవీలాల్ రాజీనామా చేసిన మంత్రులమీద చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. మంత్రివర్గ సహచరులను విమర్శించారు. ఇండిపెండెంట్ వ్యక్తికు ఇంటర్వ్యూ ఇస్తూ, వి.పి. సింగ్ వెన్నెముక లేని వ్యక్తి అన్నారు. వి.పి. చెప్పే విలువల రాజకీయాలు అన్ని బూటకమన్నారు. అంతేకాకుండా బోఫోర్స్ కుంభకోణంలో అరుణ్‌నెహ్రూకి సంబంధం వున్నదని వి.పి.సింగ్ గతంలో రాష్ట్రపతికి లేఖ వ్రాశారని పార్లమెంటులో వ్రాశారు. ఈ సంఘటనలు అన్నిటితో విసిగి వేశారని వి.పి.సింగ్ చివరకు దేవీలాల్‌కి మంత్రివర్గం నుంచి ఉద్వాసన పలికారు.

తాను కుర్చీలో కూర్చోపెడితే కూర్చున్నసింగ్ తనకు ఎసరు పెట్టాడనే ఆగ్రహంతో దేవీలాల్ చంద్రశేఖర్‌తో చేతులు కలిపారు.

కాంగ్రెస్‌పార్టీ అటుక ఎక్కించిన మండల్‌కమిటీ నివేదికను బూజుదులిపి పాక్షికంగా అమలు జరపటానికి వి.పి. నిశ్చయించటంతో కొన్నివర్గాలు ఆయనకు వ్యతిరేకించాయి. మూర్తీభవించిన అగ్రవర్ణ దురహంకారమూ, హిందూమతోన్మాదంతో మిళితమై బిజెపి మండల్ నివేదికను తీవ్రంగా వ్యతిరేకించింది. వి.పి. వ్యతిరేకించిన దేవీలాల్ కూడా మండల్‌నివేదికకు వ్యతిరేకంగా ధ్వజం ఎత్తాడు. మండల్‌నివేదిక అమలుతో వి.పి. బడుగువర్గాల ఓట్లు కొల్లకొడతాడనే దుర్భుద్ధితోనే బిజెపి, దేవీలాల్ తదితరులు మండల్ నివేదికను వ్యతిరేకించారు. నిజానికి ప్రభుత్వరంగంలో ఉద్యోగాలు ఏమీలేవనే విషయం వాళ్ళకూ తెలుసు. అయినా ఓట్లు సమయసందర్భాల్నిబట్టి ఓట్లకోసం మంచిని వ్యతిరేకించాలి. చెడునూ వ్యతిరేకించాలి! మొత్తానికి దేశవ్యాప్తంగా మండల్‌నివేదిక మంటలు రేపింది. ఈ మంటల్లో అనేక మంది ఆహుతైపోయారు.

వి.పి.సింగ్ దేశం అట్టడుగు ప్రజానీకం ఓట్ల బ్యాంక్ కొల్లగొట్టి తమ కొంపకూల్చుతాడని బిజెపితోనూ కాంగ్రెస్, చంద్రశేఖర్ వర్గం సందేహించాయి. వి.పి. 5సంవత్సరాలు అధికారంలో వుంటే తమకు పుట్టగతులు వుండవని బిజెపి భావించింది.

హిందువుల ఓట్లకోసం అయోధ్యలో రామమందిర నిర్మాణం పేరిట అద్వానీ రథం కదిలింది. రథయాత్ర పుణ్యమా అని మతోన్మాదపు కార్చిచ్చు వ్యాపించి వందలమంది ప్రజలు బలయ్యారు. అక్టోబర్ 23న బీహార్‌లోని సమస్తిపూర్‌లో అద్వానీని అరెస్ట్ చేయకతప్పలేదు. దాని కోసమే ఎదురుచూసిన బిజెపి పక్షణం ప్రధానికి మద్దతు ఉపసంహరించుకున్నది.

అద్వానీ రథయాత్రకు బ్రేకు వేయడంతో వి.పి. పదవికి కష్టకాలం దాపురించినట్లు పైకి కనపడుతున్నా, నిజానికి ఆయన పార్టీలోని అసమ్మతే ఆయన కొంప కూల్చింది. బిజెపి మద్దతు ఉపసంహరణకు దల్ చీలికకు ఏమిటి సంబంధం? ప్రభుత్వం సంకటస్థితిలోవున్న సమయంలో గట్టిగా వి.పి.ని సమర్థించాల్సిన సమయంలో దల్‌లో చీలిక ఎందుకు తెచ్చారు? పదవి! వి.పి. ప్రధానిగా ఎన్నికైనప్పటి నుంచి పదవీదాహంతో తపించిపోతున్న చంద్రశేఖర్‌వర్గానికి ఇంతకుమించి సరైన సమయం దొరకదు. డిసెంబర్ నాటి నాటకీయ పరిణామాలలో పరాజయంపాలై, అక్కసుతో, కసితో పగపట్టిన చంద్రశేఖర్ 'త్రాచే' చివరకు కాటువేసింది.

ఈ త్రాచుకు రాజీవ్ చేదోడువాదోడుగా, వెన్నుదన్నుగా నిలిచాడనే విషయం స్పష్టం! కాంగ్రెస్ సంస్కృతి అది! ప్రతిపక్షాలు అధికారంలోవున్న రాష్ట్రాలలో అసమ్మతిని కూడగట్టడం కాంగ్రెస్‌కు వెన్నతోపెట్టిన విద్య!

1979లో కేంద్రంలోనూ, 1984లోనూ ఆంధ్రప్రదేశ్‌లోనూ సంభవించిన పరిణామాలే ప్రస్తుతం కేంద్రంలో సంభవించాయి. 84లో రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ తెలుగుదేశం అసమ్మతివాయకుడు నాదెండ్లతో కుమ్మక్కై అప్పారావు గద్దెదించింది. అసమయంలో ప్రజలు చరిత్రాత్మకమైన ఉద్యమం నిర్వహించి కాంగ్రెస్‌కి బుద్ధి చెప్పారు. అయినా పుట్టుకతో వచ్చిన బుద్ధి పీడకలతోకానీ పోదనీ అప్పారావు తన బుద్ధిని మార్చుకోలేదని రుజువైంది.

1979 నాటి రోజులే పునరావృత్తమవుతాయని కాంగ్రెస్ భావించి చంద్రశేఖర్, దేవీలాల్ వర్గాన్ని పావుగా వాడుకున్నది. చంద్రశేఖర్ అధ్వర్యంలో ఏర్పడే ప్రభుత్వం ఎలాంటి కుట్రలు, కుయుక్తులతో అధికారంలోనికి వచ్చిందో అలాంటి కుట్రలూ, కుయుక్తులతోనే కూలిపోక తప్పదు. 1979లో చరణ్‌సింగ్‌ని కుర్చీలో నించి క్రిందకు నడతోసినట్లే పబ్బంగడిచిన తరువాత చంద్రశేఖర్‌ని కుర్చీనించి క్రిందకు ఈడ్చివేస్తారనే విషయం నిర్వివాదం. పదవీవ్యామోహాస్పర్థతంతో ఏర్పడిన రాజీవ్, చంద్రశేఖర్ అపవిత్రపొత్తు ముడ్లాళ్ళముచ్చటే! త్వరలో మధ్యంతర ఎన్నికల నమరం తప్పదు!!

1980లో మాదిరి తిరిగి అధికారంలోనికి రాగలమనే కాంగ్రెస్‌వారి పగటికలలు కల్లలు అవుతాయి. పదవి వూడిపోయినా పరువునిలబెట్టుకుని నమ్మిన విలువలకోసం పదవిని పరిత్యజించిన వి.పి.ని విజయం వరించకతప్పదు.

# తెలుగుయూనివర్సిటీ రామకృష్ణారెడ్డిపై పిటిషన్

హైదరాబాద్, నవంబర్ 9:
తెలుగు విశ్వవిద్యాలయంలో భాషాప్రధాశాఖలో డాక్టర్ బి.రామకృష్ణారెడ్డిని ప్రొఫెసరుగా నియమించడాన్ని సవాలు చేస్తూ, ఉస్మానియా యూనివర్శిటీలో భాషాశాస్త్ర విభాగంలో రిసర్చ్ సైంటిస్టుగా పనిచేస్తున్న డాక్టర్ బి.ఆర్.బాపూజీ దాఖలుచేసిన రిట్ పిటీషన్‌ను (నం.1540/90) ఆంధ్రప్రదేశ్ హైకోర్టు విచారణకు స్వీకరించింది.

భాషాప్రధాశాఖలో ప్రొఫెసర్‌పోస్టుకు అవసరమైన ఒక ప్రాధాన్యతా అర్హతను పరిగణనలోనికి తీసుకోకుండా, నియామకాలను దారుణంగా ఉల్లంఘించి సెలక్షన్‌కమిటీ డాక్టర్ రామకృష్ణారెడ్డిని ఎంపికచేసిందని డాక్టర్ బాపూజీ తన రిట్ పిటీషన్‌లో ఆరోపించారు.

భాషాప్రధాశాఖలో ప్రొఫెసర్ నియామకానికి అవసరమైన సోషియో లింగ్విస్టిక్స్‌లో బోధనానుభవమూ, పరిశోధనానుభవమూ డాక్టర్ రామకృష్ణారెడ్డికి లేవని పేర్కొంటూ, కొన్ని నిబంధనలను కూడా డాక్టర్ బాపూజీ తన రిట్ పిటీషన్‌కు జతపరిచారు.

సెలక్షన్‌కమిటీలోని ముగ్గురు నిపుణులలో ఇద్దరికి సోషియో లింగ్విస్టిక్స్ ఎటువంటి సంబంధమూలేదని అందుచే సెలక్షన్‌కమిటీ ఏర్పాటే సరైనదికాదు డాక్టర్ బాపూజీ పేర్కొన్నారు.

ప్రొఫెసరుగా నియమితులైన డాక్టర్ రామకృష్ణారెడ్డి, తెలుగు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ ఎస్.శివదాసుమూర్తి సహాధ్యాయులు, సన్నిహితమిత్రులు అని, డాక్టర్ రెడ్డి సౌలభ్యంకోసం గతంలో ఒకసారి ఇంటర్వ్యూలను రిజిస్ట్రార్ వాయిదాకూడా వేశారని ఈ కారణాలవల్ల ఈ నియామకం దురుద్దేశంతో కూడుకున్నదని డాక్టర్ బాపూజీ తన రిట్ పిటీషన్‌లో ఆరోపించారు.


## ఆర్కియలాజికల్ సర్వేఆఫ్‌ఇండియా

చిత్తూర్(ఆం.ప్ర.) జిల్లా, రాజామపాల్ చంద్రగిరినకు ప్రత్యేక మరామ్మత్తులు.

Est.No.Hyd/2/90-91/SR(P) 2,32,400/-

చిత్తూరుజిల్లా (ఎంపి) రాజాచంద్రగిరినకు ప్రత్యేక మరామత్తులు చేయుటలో టెండరుపారములకు జతపర్చిన డ్రాయింగుప్రకారం 20 ఎంఎంX6 ఎంఎం సైజుగల ప్రస్తుతమున్న విధంగా అర్చ్ టైపు డిజైన్‌తెరెన్ గ్రాల్ ఏర్పాటు చేసి బిగించుటకై సిపిడబ్ల్యుడి, పిడబ్ల్యుడి (ఎంఇఎస్) ప్రభుత్వ యూజమాన్యసంస్థలకు చెందిన, ఆమోదిత కాంట్రాక్టర్లనుండి సీలువేసిన కవరులో వర్సం టేక్/ఎటంరేటు టెండర్లు మూవరిం టెండింగ్ ఆర్కియాలజిస్ట్, ఆర్కియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, హైదరాబాద్ సర్కిల్, హైదరాబాద్ 500044 వారిచే 22-11-90 మ.3గం.ల వరకు అందుకొని అదేరోజు మ.3-15 గం.లకు తెరువబడును. సామాగ్రి పని అంచనా విలువ రూ.75,839 ధరావత్తుసొమ్ము రూ.1,517 టెండర్లతోపాటు ధరావత్తు సొమ్ము క్రింద రూ.1,517లకు నిర్ణయించిన పద్ధతిలో మూవరిం టెండింగ్ ఆర్కియాలజిస్ట్ పేర్న జమచేయని కాంట్రాక్టర్ల టెండర్లు పూర్తిగా తిరస్కరించబడును. నిబంధనలు మరియు టెండరుపారములను రూ.23/- చెల్లించి (తిరిగి యివ్వబడదు) పై కార్యాలయం నుండి లేదా సీనియర్ కన్సర్వేషన్ అసిస్టెంట్ ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా రాజామపాల్, చంద్రగిరి, చిత్తూరుజిల్లా(ఆం.ప్ర) నుండి 20-11-90 వరకు అక్కడ పనిరోజుల్లో మ.3గం.లకు ముందుగా పొందవచ్చును.

davp 512(72)90.

## EDUCATIONAL

వివిధ వైద్యకోర్సులు, డిగ్రీ/డిప్లొమా, ఆర్.ఎం.పి./ ఫార్మాసిస్టు, వివరములకు వ్రాయండి:Principal, G.M.C. Medical College of E.H. Amrudi Begicha, Patna-1 Bihar

## మిలిటరీఇంజనీర్‌సర్వీసెస్

సికింద్రాబాద్‌వద్ద లొతారంలోనున్న కేంద్రీయ విద్యాలయంనకు 'బి'టైపు పాఠశాలభవన నిర్మాణము కొరకు తగిన తరగతికి చెందిన కాంట్రాక్టర్ల నుండి 1-12-90నాటివరకు చీఫ్ ఇంజనీర్ (ప్రాజెక్టు) ఫ్యాక్టరీ పేరేడ్ గ్రౌండ్స్, సర్దార్ పటేల్‌రోడ్, సికింద్రాబాద్-500 003వారిచే దరఖాస్తులు కోరబడుచున్నవి. పని అంచనాధరిదు రూ.87 లక్షలు. ఎం.ఇ.ఎస్. జాబితాలో చేరని కాంట్రాక్టర్లు దరఖాస్తులతోపాటు వారు గత రెండు ఏళ్లలో వారు ఎవరి ఆధీనంలో పనులు చేసారో వారి నుంచి పొందిన సర్టిఫికేట్ కాపీలు, మరియు పనివివరములు, ఇన్‌కమ్‌టాక్సు మరియు క్లియరెన్సు సర్టిఫికేట్లు జతచేయవలెను. ఎంఇఎస్ జాబితాలోలేని కాంట్రాక్టరు దరావత్తుసొమ్ము రూ.70,000/-లను ఏదేని షెడ్యూల్డు బ్యాంకునందు డిపాజిట్టుచేసి కాల్‌డిపాజిట్ రసీదును టెండరుతోపాటు జత చేయవలెను.

davp 683(1639)90.

## DEPARTMENT OF TELECOMMUNICATIONS

NOTICE INVITING TENDER

The Executive Engineer (Elect.) Telecom Electrical Divison, 11-5-411, Red Hills, Hyderabad-4 invites on behalf of President of India, sealed Item Rate tenders from approved and eligible contractors of D.O.T., D.O.P., C.P.W.D., State P.W.D., M.E.S. and Railways upto 3 P.M. on 27.11.90 for the works mentioned below:-

| Sl. No. | Name of the work | Estimate Cost | E.M.D. |
|---|---|---|---|
| 1. | Providing EI & Fans in Mw/TE building at Bellampalli | Rs. 1,14,032 | Rs. 2,851 |
| 2. | Providing EI & Fans in Mw/TE building at Jangaon | Rs. 1,14,032 | Rs. 2,851 |

Conditions and tender forms can be had on payment in cash or by M.O. Rs. 104 per set for each work on production of enlistment certificate and current I.T.C. Certificate etc. Sale of tender forms will be closed at 3PM on 26.11.90.

## దక్షిణ మధ్య రైల్వే

టెండరునోటీసు

నెం.19/90-91 Const.

సికింద్రాబాద్ వద్ద మన్న లాలాగూడా రైల్వే అనువతికి మరియు రైల్ నిలయంలో మన్న ఎ.సి.ప్లాంట్లకు ఇన్ డ్యూసిడ్ డ్రాగ్ ఎఫ్‌ఆర్‌పి టైపు కూలింగ్ టవర్స్ (indenced drought FRP type cooling towers) ఏర్పాటుకుగాను ఈ క్రింది నంతకందారునివే అనుభవమున్న కాంట్రాక్టర్లనుండి సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

| | | |
|---|---|---|
| 1. | అంచనాఖరీదు | : రూ.1,77,000/- |
| 2. | ధరావత్తుసొమ్ము | : రూ.4,500/- |
| 3. | టెండరుడాక్యుమెంట్ ఖరీదు | : రూ.130.00 టెండరు డాక్యుమెంట్ల ఖరీదు 122/- +ఎస్.టి. 5 1/2% చొప్పున 6.71+ ఎస్.టి. పైన 10 శాతం సర్చార్జీలు రూ.0-67 పై.+పోస్టుద్వారా పొందగోరిన యెడల పోస్టల్ ఛార్జీలు క్రింద రూ.50/- |
| 4. | టెండరు స్వీకరణకు ఆఖరుతేదీ మరియు సమయం | : 29-11-90 మ.3-00గం.వరకు |
| 5. | టెండరు తెరుచుటకు తేదీ మరియు సమయం | : 29-11-90 మ. 3-15 వరకు |
| 6. | పని పూర్తికి కాలం | : అంగీకారపు ఉత్తర్వు జారీ చేసిన తేదీ నుండి రెండు నెలలు |

1. టెండరు డాక్యుమెంటును డివిజనల్ క్యాషియర్(పే) దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ లేదా సంబంధిత స్టేషన్ మాస్టర్‌నకుగాని నిర్ణీత ఖరీదు చెల్లించి, ఆ మీదట పొందిన నగదు రసీదుతో పాటు పరువు డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీరు (కన్‌స్ట్రక్షన్)/సికింద్రాబాద్-371వారినుండి 19-11-90 నుండి 28-11-90 మధ్యలో ఏ పనిదినమునైనా ఉ.10-00 గంటల నుండి 1 గంట వరకు పొందవచ్చును.
2. ధరావత్తుసొమ్మును ఏదేని షెడ్యూల్ బ్యాంకులో జమచేసి సీనియర్ డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్, ఎం.జి/హైదరాబాద్‌వారి పేర్న తీసిన డి.డి. లేదా నిర్ణీతసొమ్మును డివిజనల్ క్యాషియర్(పే), ద.మ.రైల్వే, సికింద్రాబాద్ లేదా సంబంధిత స్టేషన్ మాస్టర్‌నకుగాని చెల్లించి ఆ మీదట పొందిన నగదు రసీదును కొటేషన్‌తోపాటు పొందుపరచవలెను.

(సం) డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్(కన్), సికింద్రాబాద్.

PUB 510/90-91.


## ఐ.ఒ.సి డైరెక్టర్‌గా బి.డి.గుప్త

హైదరాబాద్, నవంబర్ 9:
ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఫైనాన్స్ డైరెక్టర్‌గా శ్రీ బి.డి.గుప్త పదవీబాధ్యతలు స్వీకరించారు. చమురు పరిశ్రమలో 26 ఏండ్ల అనుభవం గడించిన శ్రీ గుప్త కామర్సులో పోస్టు గ్రాడ్యుయేట్, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ అసోసియేట్ సభ్యుడు.

శ్రీ గుప్త ఫైనాన్స్ వ్యవహారాలతోపాటు క్రూడాయిల్, పెట్రోలియం ఉత్పత్తులు ఎగుమతి దిగుమతుల వాణిజ్యం, పెట్టుబడి ప్రతిపాదనలు, ప్రాజక్టు తయారీ మొదలగు విధులుకూడా నిర్వర్తిస్తారు.

శ్రీ గుప్త ఐరోపా, అమెరికా, మధ్య ప్రాచ్య దేశాలలో విస్తృతంగా పర్యటించారు.

## టి.వి.

శనివారం
10-11-90

| | |
|---|---|
| ఉ. 7.00 | ఉదయంప్రసారాలు |
| 9.00 | పెలిస్కూల్ |
| మ. 1.00 | ఉన్నతవిద్యా-కార్యక్రమాలు |
| 2.00 | మధ్యాహ్నంప్రసారాలు |
| 3.00 | ఇంగ్లీష్‌వార్తలు |
| 4.00 | ఉన్నతవిద్యా-కార్యక్రమాలు |
| సా. 5.00 | గీతాభజన |
| 5.30 | హిందీచలనచిత్రం |
| 7.30 | వార్తలు |
| 7.50 | సినిమా తరువాయిభాగం |

జాతీయకార్యక్రమాలు

| | |
|---|---|
| 8.30 | సమాచార్ |
| 9.00 | ఆఖరిదాన్-సీరియల్ |
| 9.30 | ది న్యూస్ |
| 10.00 | టిప్పుసుల్తాన్ సీరియల్ |
| 11.00 | 6వ ప్రపంచకప్ బాక్సింగ్ చాంపియన్‌షిప్ |

# దినఫలం

శనివారం
10-11-1990
గంటల పంచాంగం

శ్రీ ప్రమోద నామ సం. కార్తీక మాసం, బ. అష్టమి : శనివారం

1990వ సంవత్సరం నవంబరు 10, శనివారం, శని: బ. అష్టమి: ఉ. 6-12, బ. నవమి: తె. , 6-0, ఆశ్లేష: ఉ. 6-53, వర్జ్యం సా.: 7-06 మొదలు 8-44 వరకు.

1990వ సంవత్సరం నవంబరు 11, ఆదివారం, ఆది: బ. దశమి: పూర్తి, మఘ: ఉ. 7-20, వర్జ్యం స: 3-40 మొదలు 5-20 వరకు.

**మేషం :** రచయితలకు మేలు, పత్రికారంగాన శ్రమించువారు లాభసాధనకై చేయు ప్రయత్నాలు సానుకూలం కాగలవు, యత్నించండి, అధికార వృద్ధి కొందరకు.

**వృషభం :** ఉత్తమ దినఫలం. ధన లోపం లేదు, కార్యసిద్ధి, కుటుంబానందం, ఆరోగ్యవృద్ధి, వృత్తియందు, ఉద్యోగమందు చెప్పదగిన, అనుకూల మార్పు రానున్నది.

**మిధునం :** నూతన మిత్ర సమాగమం. పదిమందిలో ప్రతిష్ఠ, సభారంగానుకూలత, వ్యాపార నిమిత్తం బహుదూరం వెళ్లవలసిన అగత్యం, కార్యసిద్ధి.

**కర్కాటకం :** సజ్జన సాంగత్యమున్నది. శుభ సంబంధంగా అధిక వ్యయం చేయవలసి యున్నది. రాజకీయ వాదులకు మేలుగాదు. చిక్కుపై చిక్కు విడదీయరాని దవుతుంది. వ్యాపారంలో మాత్రం మేలే.

**సింహం :** చాలా మందికి, క్రమక్రమంగా మేలు చేకూరగలదని గ్రహింపగలుగుతారు. సుఖశాంతులకు, ఆరోగ్యాభివృద్ధికి లోపం రాదు. కృషి లోపం లేకుంటే అంతా మేలే.

**కన్య :** మీ ఆలోచన ప్రకారమే, సర్వం అనుకూలం. మొదలు మీకు తోచిన ప్రకారమే ముందుకు సాగండి. రాజకీయ రంగాన అనుకూలత చెప్పరాదు. 'అర్థాష్టమి' శని ఆరోగ్యరీత్యా బాధాకరుడు.

**తుల :** దినాంతాన అసాధ్య విషయం సుసాధ్యం కానున్నది. మాటకు అధిక గౌరవం. వ్యవహారం ఏదయినా సానుకూలం కావాలంటే బహుసులువుగా నెరవేరుతుంది.

**వృశ్చికం :** ఆదాయమందు లోపం లేదుగాని, అధికంగా వ్యయం చేయవలసిన అవసరం ఏర్పడుతుంది. రాజకీయ వ్యవహారం, మీకు సంబంధించింది అయోమయంగా ఉంటుంది.

**ధనుస్సు :** శుభ సమయమే. అయితేనేం? అన్ని వ్యవహారాలు ప్రశాంతంగా జరుగాలంటే యింకా కొంత కాలం వ్యయం కావాలి? కారణమా? శని భగవానిని చర్యయే.

**మకరం :** రాజకీయవాదులకు మేలుగాదు. తిరిగి తిరిగి యిబ్బందికి లోనుకావటం తప్ప మరేమి లేదు. స్వల్పాదాయానికి ఏమాత్రం లోటు రాదు.

**కుంభం:** గ్రహించండి, ధన విషయంగా యిబ్బంది లేదు. సభా గౌరవమున్నది. పదిమందిలో మాట నెగ్గితీరుతుంది. ఇచ్చిన డబ్బు రాబట్టుకొనుటకు లోపం లేదు.

**మీనం :** ఆరోగ్యలోపం లేదు, ఆర్థిక లోపం లేదు, సభా మర్యాద, వృత్తియందు పెంపు, పెద్దలవలన మేలు, కార్యసాధన, యిత్యాది శుభ ప్రస్తావనలకు ఆస్కారం. యత్నకార్యసిద్ధి, ప్రసిద్ధి.

-విద్వాన్ కోటసత్యరంగయ్యశాస్త్రి

# సద్దాంను తొలగిస్తాం

లండన్, నవంబరు 9:
యూరోప్ దేశాల మైత్రికి మరింతగా చేయూతనిస్తామని బ్రిటన్ ప్రధాని శ్రీమతి మార్గరెట్ థాచర్ పునరుద్ఘాటించారు.

పార్లమెంట్ నూతన సమావేశాలు ప్రారంభమయ్యే ప్రతిసారి, మైత్రి దేశాలవారికి ఒకరకమైన భయం వుండవచ్చుని, అయితే తాము యూరోప్ మిత్రదేశాలతో కలిసి పని చేస్తామని బ్రిటన్ ఆర్థిక పరిస్థితిని కాపాడుకునేందుకు దేశ సౌభ్రాతృత్వాన్ని పదిలపరుచుకునేందుకు కృషి చేస్తామని ఆమె అన్నారు.

గల్ఫ్ సంక్షోభాన్ని సమీక్షిస్తూ, ఇరాక్ అధ్యక్షుడు సద్దాంని ఎదుర్కొనేందుకు రంగం సిద్ధమయిందని, ఆయన కువైట్ నుండి తొలిగిపోవాలని, లేకుంటే మిత్ర దేశాలతో కలిసి బలంతంగా సద్దాంని తొలగిస్తామని థాచర్ హెచ్చరించారు.

# చైనాకు జర్మన్ ఎగుమతులపై తిరిగిగ్యారంటీలు

బాన్, నవంబరు 9:
చైనాకు ఎగుమతులపై తిరిగి హామీలనివ్వడం జర్మన్ ప్రభుత్వం ప్రారంభించింది. ఒకే ఏ